# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8

మంగళవారం, మే 20, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## జూన్ ఫస్ట్ నుంచి థియేటర్స్ బంద్

### ఎగ్జిబిటర్స్ వర్సెస్ డిస్ట్రిబ్యూటర్స్

**హైదరాబాద్, మే 19, (వాయిస్ టుడే):** మూవీ లవర్స్‌కు ఇది నిజంగా షాకింగ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు మూవీ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అద్దె ప్రాతిపదికన సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, సురేశ్ బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్స్ హాజరయ్యారు. ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య చాలాకాలంగా పర్సంటేజీలపై చర్చ సాగుతోంది. రెంటల్ విధానంలో మూవీస్ ప్రదర్శించడం సాధ్యం కాదని ఎగ్జిబిటర్స్ వాదిస్తుంటే.. వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్స్ తేల్చిచెప్పారు. దీంతో ఇరువురి మధ్య ఆ సమస్య అలాగే ఉండిపోయింది. ఈ వ్యవహారం నిర్మాతలకు సైతం ఇబ్బందిగా మారుతోంది. ఈ క్రమంలో ఏర్పాటైన ఎగ్జిబిటర్ల సంయుక్త సమావేశంలో పర్సంటేజీలు, గవర్నమెంట్ పాలసీలపై చర్చించారు. నిర్మాతలకు లేఖ రాయాలని నిర్ణయించారు.

- మిగతా 2వ పేజీలో

## మూడు రైల్వే స్టేషన్‌లు ప్రారంభానికి శ్రీకారం




**వరంగల్, మే 19, (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్రంలోని మూడు ప్రధాన రైల్వే స్టేషన్లు సరికొత్త రూపు సంతరించుకున్నాయి. హైదరాబాద్‌లోని బేగంపేట, వరంగల్, కరీంనగర్ రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు పూర్తయ్యాయి. ఈ స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 22న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఈ స్టేషన్ల చిత్రాలను సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో పంచుకున్నారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏబీఎస్ఎస్) నిధుల ద్వారా చేపట్టిన పనులతో ఈ స్టేషన్లు విమానాశ్రయాల తరహాలో అత్యాధునిక హంగులతో ప్రకాశిస్తున్నాయి. స్టేషన్ల వెలుపలి, లోపలి భాగాలలో ప్రయాణికుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేశారుకరీంనగర్ రైల్వే స్టేషన్‌లో దాదాపు రూ. 26.64 కోట్ల వ్యయంతో రెండేళ్ల క్రితం ప్రారంభమైన ఆధునీకరణ పనులు దాదాపుగా పూర్తయ్యాయి. ఈ స్టేషన్‌ను పూర్తిగా మెరుగుపరిచారు. ప్రయాణికులు ఒక ప్లాట్‌ఫారమ్ నుండి మరొక ప్లాట్‌ఫారమ్‌కు వెళ్లేందుకు మెట్లు ఎక్కే శ్రమను తగ్గించేందుకు ఎస్కలేటర్లు, లిఫ్టులు ఏర్పాటు చేశారు. విశాలమైన వేచి ఉండే ప్రాంతాలు, పరిశుభ్రమైన ప్లాట్‌ఫారమ్‌లు, ఆధునిక మరుగుదొడ్లు, మెరుగైన లైటింగ్, టికెట్ కౌంటర్లు, లాకర్ గదులు, తాగునీటి సౌకర్యం, ఏటీఎంలు, డిజిటల్ డిస్‌ప్లేలు, సీసీటీవీ కెమెరాలు వంటి అనేక సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ రైల్వే స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను ఒకేసారి ప్రారంభిస్తారని తెలిపారు. తెలంగాణలో ఎంపికైన మూడు స్టేషన్లలో కరీంనగర్ ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కరీంనగర్ స్టేషన్ అద్భుతంగా మారిందని.. త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను కూడా ఆధునీకరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తీగలగుట్ట

- మిగతా 2వ పేజీలో



## గుఢచర్యానికి ట్రావెల్ విత్ జో

హైదరాబాద్, మే 19, (వాయిస్ టుడే): హర్యానాలో పుట్టి పెరిగిన జ్యోతి మల్హోత్రా, సామాన్య కుటుంబంలో పుట్టింది. 2018లో 'ట్రావెల్ విత్ జో' యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించి, హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రాంతాల సంస్కృతి, ఆహారం, ప్రయాణఅనుభవాలను అద్భుతంగా తన ఫాలోవర్స్‌కు అందించింది. ఆమె మాటలతో మనసు కట్టివేసే గుణం, సరళమైన వీడియోలు లక్షలాది ప్రేక్షకులను ఆకర్షించాయి. అయితే, ఎప్పుడైతే 2023లో పాకిస్తాన్‌లో అడుగుపెట్టిందో..అప్పట్నుంచి ఆమె బుద్ధి గతి తప్పింది. అక్కడ ఐఎస్ఐ ఏజెంట్ ఎహ్సాన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం పెంచుకుంది. అది కాస్తా శారీరక సంబంధం దాకా వెళ్లింది. వాడి మాయమాటల్లో పడి దేశద్రోహానికి ఒడిగట్టింది. వాట్సప్, ఎన్‌క్రిప్టెడ్ మెస్సేజ్‌ల ద్వారా ద్వారా భారత సైనిక స్థావరాల సమీప రహదారులు, ఆయుధ నిల్వల వివరాలను డానిష్‌కు పంపిందీ దేశద్రోహి.ప్రస్తుతం 5 రోజుల పోలీసు కస్టడీలో ఉంది జ్యోతి మల్హోత్రా. ఆమెకు చెందిన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఓ వీడియోలో ఢిల్లీలోని పాక్ ఎంబసీలో డానిష్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో జ్యోతి మల్హోత్రా పాల్గొన్నట్టు ఉంది. ఈవెంట్‌లోనే పాకిస్థాన్ జాతీయ దినోత్సవం గురించి జ్యోతి మల్హోత్రా, డానిష్ మాట్లాడుకుంటున్నట్టు ఉంది. గతంలో పహల్గామ్‌లో కూడా జ్యోతి మల్హోత్రా పర్యటించింది.. అయితే.. పహల్గామ్ ఉగ్ర దాడి వెనుక జ్యోతి మల్హోత్రా పాత్రపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను జ్యోతి ఎలా చేరవేసింది..? ఈ నెట్ వర్క్‌లో ఎవరెవరు ఉన్నారు అన్న దానిపై పోలీసులు.. మొత్తం ఆరాతీస్తున్నారుజ్యోతి తన యూట్యూబ్ వీడియోలను గూఢచర్యకు ఉపయోగించిన తీరు చూస్తే షాక్ తినాల్సిందే. అంత పగడ్బందీగా మనదేశ రహస్యాలను శత్రువులకు

- మిగతా 2వ పేజీలో



## గిరిజనులకు సాగునీరందిస్తున్న ఘనత

# మా ప్రభుత్వానిదే

**నాడు వరి వేస్తే ఉరి అన్నారు.. మేం సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్నాం**

**100 రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలోని రైతులందరికీ సోలార్ పంపులు**

**'ఇందిర సౌర గిరి జల వికాసం' ప్రారంభోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

మహబూబ్‌నగర్ : పోడు భూముల కోసం పోరాటం చేసిన గిరిజనులను జైల్లో పెట్టిన చరిత్ర గత ప్రభుత్వానిదైతే.. ఆ భూముల్లో బోర్లు వేసి సౌర విద్యుత్‌తో సాగునీరు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. వరి వేస్తే ఉరి అని గత సర్కారు అంటే.. అదే రైతన్న సన్నధాన్యం పండించేలా చేసి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తూ కడుపు నింపుతున్నామన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాచారంలో జలంధర్ అనే గ్రామస్థుడు నిర్మించిన సీతారామాంజనేయ ఆలయంలో ముఖ్యమంత్రి, మంత్రులు పూజలు చేశారు. ఆ తర్వాత అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. "ఎన్నికల వేళ ఎమ్మెల్యేగా వంశీకృష్ణను గెలిపించాలని కోరితే.. 50 వేలకుపైగా మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించారు.. ఇప్పుడు నా బాధ్యత మరింత పెరిగింది. అందుకే ఈ ప్రాంతం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించాను. అచ్చంపేట నియోజకవర్గంలో బోరుబావి ఉన్న రైతులందరికీ 100 రోజుల్లో సోలార్ విద్యుత్ యూనిట్లు, పంపుసెట్లు అందిస్తాం. వారి అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన సౌర విద్యుత్‌ను విక్రయించి నెలకు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకుంటాం.

**పేదల గుండెల్లో ఇందిరమ్మ..**

తెల్లదొరలను తరిమేసి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించింది కాంగ్రెస్ పార్టీనే. కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు 25 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసి వారి ఆత్మగౌరవాన్ని పెంచింది. పాకిస్థాన్‌ను ఓడించి బంగ్లాదేశ్ ఏర్పాటుకు ఇందిరాగాంధీ చాకచక్యంగా వ్యవహరించారు. ప్రధాని అంటే ఎలా ఉండాలో తెలియజేశారు. పేదల గుండెల్లో.. తండాల్లో, పల్లెల్లో ఆమె కొలువై ఉన్నారు. అందుకే ఈ పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టాం.

**వరి వేస్తే ఉరి అన్నచోటే..**

అప్పటి ముఖ్యమంత్రి వరి వేస్తే ఉరి అన్నారు.. ఆయన

- మిగతా 2వ పేజీలో




## 5 లక్షల మందికి 'యువవికాసం'

**జూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ**

**నెలకు రూ.2 వేల కోట్లు ఖర్చుచేయనున్న ప్రభుత్వం**

**3 నెలల్లో యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని లక్ష్యం**

హైదరాబాద్: నిరుద్యోగ యువతకు స్వయంఉపాధి కోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువవికాసం పథకం కింద తొలిఏడాది 5 లక్షల మందికి మంజూరుపత్రాలు జారీచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీటిని పంపిణీ చేయాలని, 3 నెలల్లో నెలకు రూ.2 వేల కోట్లు చొప్పున ఖర్చుచేసి యూనిట్లు గ్రౌండింగ్ చేయాలని భావిస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 25 నాటికి జిల్లా మంత్రుల అనుమతితో లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసేందుకు సంక్షేమశాఖలు సిద్ధమయ్యాయి.

**క్షేత్రస్థాయి పరిశీలన..**

ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16.20 లక్షల దరఖాస్తులొచ్చాయి. లక్ష్యం మేరకు ఇందులో దాదాపు 5 లక్షల మంది యువతకు గరిష్ఠంగా రూ.4 లక్షల విలువైన యూనిట్లు మంజూరు చేయనున్నారు. యూనిట్ కేటగిరీలవారీగా వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం అంచనా వేసింది. రూ.లక్ష లోపు రుణాల కోసం నిర్దేశించిన లక్ష్యం కన్నా దరఖాస్తులు తక్కువగా, రూ.1-2 లక్షలు, రూ.2-4 లక్షల యూనిట్ల కేటగిరీ రుణాలకు భారీగా దరఖాస్తులు వచ్చినట్లు గుర్తించింది. ఉదాహరణకు ఎస్సీ కార్పొరేషన్ కింద రూ.2-4 లక్షల విలువైన యూనిట్లు 20 వేలు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటే.. దాదాపు 3.24 లక్షల మంది పోటీపడుతున్నారు. అలాగే బీసీ కార్పొరేషన్ కింద 22 వేల యూనిట్ల కోసం 6.66 లక్షల మంది, ఈబీసీల్లో 8 వేల యూనిట్ల కోసం 32 వేల మంది దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయి కమిటీలు పనిచేస్తున్నాయి.




## చార్మినార్ గుల్జర్ హౌస్ ప్రమాదానికి అదే కారణం

హైదరాబాద్, మే 19: చార్మినార్ పరిధిలోని గుల్జార్ హౌస్‌లో ఆదివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగింది. గుల్జార్ హౌస్ చౌరస్తాలోని G+2 భవనంలో మంటలు చెలరేగాయి. భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగిన ఘటనలో మొత్తం 17 మంది మృతిచెందడంతో తీవ్ర విషాదం నెలకొంది. చనిపోయిన వారిలో ఏడేళ్ల లోపు వయస్సున్న 8మంది చిన్నారులు ఉన్నారు ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని పోలీసులు, అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అగ్నిప్రమాదంపై అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏసీ షార్ట్ సర్క్యూట్ కావడం వల్లే అగ్నిప్రమాదం జరిగిందని వెల్లడించారు. వంట గదిలో సిలిండర్ పేలడం, ఇంట్లో చెక్కతో చేసిన ప్యానెళ్ల వల్లే మంటలు వేగంగా వ్యాపించాయని పేర్కొన్నారు. ఉదయం 06:16 గంటలకు చార్మినార్‌లోని గుల్జార్ హౌస్ చౌరస్తాలోని %+%ం2 భవనంలో మంటలు చెలరేగాయని సమాచారం అందడంతో మొఘల్‌పురా నుంచి ఫైరింజన్లు అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించాయి. మొదట గ్రౌండ్ ఫ్లోర్‌లో మంటలు చెలరేగాయి. ఆపై మొత్తం బిల్డింగ్ కు మంగలు వ్యాపించాయి. అగ్నిమాపక, రెస్క్యూ ఆపరేషన్లు ఒకేసారి జరిగాయి. ఈ క్రమంలో మొదటి అంతస్తులో చిక్కుకున్న 17 మందిని

## అందాల పోటీలే కాదు.. అగ్ని ప్రమాదాలు పట్టించుకోండి



హైదరాబాద్, మే 19: అందాల పోటీల మీద పెట్టే ఖర్చు ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలన్నారు. పాతబస్తీ చార్మినార్‌లోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సోమవారం నాడు కేటీఆర్ పరిశీలించారు. హైదరాబాద్ చరిత్రలోనే అతిపెద్ద అగ్నిప్రమాదం, ఎక్కువ ప్రాణాలు పోయిన దుర్ఘటన ఇదన్నారు. క్షతగాత్రులను, బాధిత కుటుంబసభ్యులను కేటీఆర్ ఓదార్చారు. ప్రభుత్వం అందాల పోటీలపై చూపే శ్రద్ధ, అగ్నిప్రమాదాలు, వాటి నివారణపై పెడితే బాగుండేదన్నారు. చనిపోయిన తరువాత ఏదో రూ.5 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదు, ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గుల్జార్ హౌస్ అగ్ని

- మిగతా 2వ పేజీలో



## అద్భుత క్షేత్రం కాళేశ్వరం

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

జయశంకర్ భూపాలపల్లి: కాళేశ్వరాన్ని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రభుత్వానికి పుష్కర ఏర్పాట్లపై లేదని విమర్శించారు. కాళేశ్వరం పుష్కర ఘాట్ లో పుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని సోమవారం బండి సంజయ్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూ....కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిధ్యమిచ్చామని తెలిపారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు మాత్రమే కేటాయించారని అట్టి నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించాలన్నారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన ఆతిధ్యమిచ్చిందని,

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 20 మే 2025

# గిరిజనులకు సాగునీరందిస్తున్న ఘనత మా ప్రభుత్వానిదే

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం ఫాంహౌస్‌లో 150 ఎకరాల్లో వరిధాన్యం పండించి క్వింటా రూ.4 వేలకు విక్రయించారు. మా ప్రభుత్వం సన్నధాన్యం పండించిన రైతుకు రూ.500 బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తోంది. రైతులు గత యాసంగిలో 1.56 కోట్ల టన్నులు, వానాకాలంలో 1.35 కోట్ల టన్నుల ధాన్యం పండించారు. ఇప్పుడు ప్రతి నెలా 3.10 కోట్ల మందికి సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం. పేదలు మూడు పూటలా కడుపునిండా భోజనం చేస్తున్నారు.



### అదానీ, అంబానీలతో మన ఆడబిడ్డల పోటీ..

సౌర విద్యుత్ ఉత్పత్తి అంటే.. అదానీ, అంబానీలకే సాధ్యమని అందరూ అనుకునేవారు. కానీ, వారితోనే పోటీపడేలా మన ఆడబిడ్డల్ని తయారుచేస్తున్నాం. మహిళలు 1,000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ఒప్పందాలు చేసుకున్నాం. వారిని పెట్రోల్ బంకులకు యజమానులను చేశాం. హైదరాబాద్‌లోని శిల్పారామం పక్కన మూడున్నర ఎకరాల్లో అతివలు వారి ఉత్పత్తులను విక్రయించేలా 106 స్టాళ్లు ఏర్పాటు చేశాం. రాబోయే రోజుల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నాం.

### దేశంలోనే నంబర్ వన్..

నిత్యావసరాల ధరల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని కేంద్రమే చెప్పింది. శాంతిభద్రతల పరిరక్షణ, పన్నుల వసూలు, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో మొదటిస్థానంలో నిలిచాం. పాలమూరు వారికి పాలన చేతగాదని అవహేళన చేశారు. అయితే, మేం తట్ట, పార పనే కాదు.. పరిపాలన కూడా చేస్తామని ఏడాదిన్నరలోనే నిరూపించా" అని సీఎం తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎంపీలు రవి, బలరాంనాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

### లబ్ధిదారులతో మాటామంతీ..

'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకం ప్రారంభించాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లబ్ధిదారులతో మాట్లాడారు. తమ బతుకుల్లో వెలుగులు నింపారంటూ అలివేలు అనే మహిళా రైతు ఆనందం వ్యక్తం చేశారు. తమ పొలంలో దానిమ్మ, అవకాడో, నిమ్మ, కొబ్బరి మొక్కలు నాటామని చెప్పారు. ఏం చదువుకున్నావని అలివేలును సీఎం అడగ్గా.. డిగ్రీ చేశానన్నారు. ఆమెకు గౌరవ వేతనం ఇస్తూ.. చెంచుపెంటల్లో సౌర విద్యుత్, పంపుసెట్లపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఇళ్లు కట్టుకునేందుకు తమకు స్థలాలు లేవని లింగమ్మ అనే మహిళ తెలియజేయగా.. సమస్యను పరిష్కరించాలని సీఎం అధికారులను ఆదేశించారు.



## మూడు రైల్వే స్టేషన్‌లు ప్రారంభానికి శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్వోబీ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. బడ్జెట్ కంటే అదనంగా మరో రూ.2 కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామని, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే.. ఉప్పల్ ఆర్వోబీ పనుల్లో జాప్యంపై కాంట్రాక్టర్ మరియు అధికారులను మందలించామని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోంది. ఈ పథకం కింద ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, స్టేషన్లను ఆధునీకరించడం వంటి పనులు చేపడుతున్నారు.ప్రయాణికులకు సౌకర్యవంతమైన వేచి ఉండే ప్రాంతాలు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, ఉచిత వై-ఫై సదుపాయం కల్పించడం. దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయడం.స్టేషన్లలో ప్రయాణికుల సమాచార వ్యవస్థను మెరుగుపరచడం, పర్యావరణ అనుకూలమైన పద్ధతులను అవలంబించడం, నీటి సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను ఏర్పాటు చేయడం వంటివి వీటిలో భాగంగా ఉంటాయి. తెలంగాణలో అమృత్ భారత్ పథకం కింద ఎంపికైన రైల్వే స్టేషన్లలో ముఖ్యంగా.. సికింద్రాబాద్, బేగంపేట్, కాచిగూడ, వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, రామగుండం, నల్గొండ, మిర్యాలగూడ, జనగాం, భువనగిరి, మధిర, యాదాద్రి వంటి స్టేషన్లు ఉన్నాయి. అయితే వీటిలో వరంగల్, కరీంనగర్, బేగంపేట్ రైల్వే స్టేషన్ల పనులు పూర్తయ్యాయి. అమృత్ భారత్ పథకం కింద దేశవ్యాప్తంగా 1309 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయడానికి ఎంపిక చేశారు.

## జూన్ ఫస్ట్ నుంచి థియేటర్స్ బంద్

(మొదటి పేజీ తరువాయి)

పర్సంటైల్ విధానాన్ని గతంలో 3 భాగాలుగా డివైడ్ చేస్తూ తెలంగాణ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వాటిని ఓసారి పరిశీలిస్తే..

రూ.30 కోట్ల కంటే ఎక్కువగా నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 75 శాతం డిస్ట్రిబ్యూటర్, 25 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 55 శాతం డిస్ట్రిబ్యూటర్, 45 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండేది.

రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకూ నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 60 శాతం డిస్ట్రిబ్యూటర్, 40 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండాలి.

రూ.10 కోట్ల లోపు నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్‌కు ఉండేది.

అలాగే.. పెద్ద, మీడియం సినిమాలకు 73 శాతం డిస్ట్రిబ్యూటర్, 27 శాతం ఎగ్జిబిటర్ తీసుకునేలా నిర్ణయించారు. తాజాగా.. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య సమస్య తేలకపోవడంతో థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు. వచ్చే నెల రిలీజ్ అయ్యే మూవీస్‌కు ఈ నిర్ణయం నిజంగా ఇబ్బందే అనే చెప్పాలి.

జూన్‌లో భారీ మూవీస్మరోవైపు.. జూన్‌లో భారీ మూవీస్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ 'హరిహర వీరమల్లు' జూన్ 12న రిలీజ్ కానుంది. అటు.. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలు పోషించిన అవెయిటెడ్ మూవీ 'కుబేర' జూన్ 20న రిలీజ్ కానుంది. ఇక మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సైతం జూన్ 27న రిలీజ్ కానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. పాన్ ఇండియా మూవీస్ రిలీజ్ కావాల్సిన టైంలో థియేటర్స్ బంద్ అంటూ ఎగ్జిబిటర్స్ తీసుకున్న నిర్ణయం హాట్ టాపిక్‌గా మారింది.



## అద్భుత క్షేత్రం కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు.

సోమవారం మధ్యాహ్నం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సతీమణి బండి అపర్ణతో కలిసి కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్ర సహాయ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సంజయ్ కి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య బండి సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్ని ఆచరించారు. అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు.

సరస్వతి పుష్కరాల సందర్భంగా ఈరోజు కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రు. 35 కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. ఉత్తర ప్రదేశ్ లో నిర్వహించిన కుంభమేళా సందర్భంగా 60 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చామని అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తొలగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని తెలిపారు. కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాని తెలిపారు.



## చార్మినార్ గుల్జర్ హౌస్ ప్రమాదానికి అదే కారణం

(మొదటి పేజీ తరువాయి)

అగ్నిమాపక శాఖ సిబ్బంది బిల్డింగ్ నుంచి బయటకు తీసుకొచ్చింది. గాయపడిన వారిని అంబులెన్సులలో పలు ఆసుపత్రులకు తరలించారు. అగ్నిమాపక, డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఓవైపు మంటలను ఆర్పుతూనే మరోవైపు భవనంలో చిక్కుకుని స్పృహ కోల్పోయిన వారిని, కాలిన గాయాలైన వారిని భయటకు తీసుకొచ్చారు. వారిని అంబులెన్స్ లలో మలక్ పేట యశోద, డీఆర్‌డీవో, ఉస్మానియా, అపోల్ ఆస్పత్రులకు తరలించారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అసలే ఆదివారం కావడంతో వారు ఇంకా నిద్ర నుంచి మేల్కోలేదు. అందువల్లే మొదటి అంతస్తు నుంచి మంటలు బిల్డింగ్ మొత్తానికి వ్యాపించినా అప్రమత్తం కాలేకపోయారు. అగ్నిప్రమాదం గురించి గుర్తించేలోపే మంటలు అంతా వ్యాపించాయి. పొగ పీల్చడం, ఊపిరి ఆడకపోవడంతో వెంటనే వారు స్పృహ కోల్పోయారు. దాంతో వారిని ఆస్పత్రులకు తరలించినా ప్రయోజనం లేకపోయింది.ప్రమాదం జరిగిన భవనానికి ఫైర్ ఎగ్జిట్ (అత్యవసరంగా బయట పడేందుకు మార్గం) లేకపోవడంతో వారు భవనం నుంచి బయటకు రాలేకపోయారని తెలుస్తోంది. మరోవైపు ఇరుకైన గల్లీలు కావడంతో అగ్నిమాపక యంత్రాలు రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం చేయడానికి ఇబ్బందులు తలెత్తాయని స్థానికులు చెబుతున్నారు. అయితే అత్యాధునిక టెక్నాలజీ వినియోగించి లోపల చిక్కుకున్న వారిని రక్షించి హాస్పిటల్స్‌కు తరలించామని ఎస్డీఆర్ఎఫ్ తెలిపింది.

## చర్లపల్లి కష్టాలు ఇంతింత కాదయా

హైదరాబాద్, మే 19, (వాయిస్ టుడే): సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక్కడి నుంచి పలు బయల్దేరి చివరగా ఇక్కడే ఆగుతున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ప్రయాణికులు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని.. దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తృతమైన కనెక్టివిటీని అందించేలా చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను అభివృద్ధి చేశారు. ప్రధానంగా సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడలో




రద్దీని తగ్గించడానికి దీన్ని అత్యాధునికంగా తీర్చిద్దారు. దాదాపు రూ.430 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. అలాగే ఇక్కడి నుంచి కొన్ని రైళ్లను నడుపుతున్నారు. కానీ.. ప్రయాణికులు మాత్రం అసౌకర్యానికి గురవుతున్నారు. అందుకు కారణాలు ఇలా ఉన్నాయి.చర్లపల్లి రైల్వే స్టేషన్ సిటీకి దూరంగా ఉంది. స్టేషన్ నగరం వెలుపల ఉండటంతో చేరుకోవడం కష్టంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. బస్సులు, ఆటోలు తగినంత సంఖ్యలో అందుబాటులో ఉండటం లేదని అంటున్నారు.చర్లపల్లికి మెట్రో స్టేషన్లు కూడా చాలా దూరంలో ఉన్నాయి. దీంతో మెట్రోలో రావడం కూడా కష్టంగా ఉందని ప్రయాణికులు అంటున్నారు. అటు కేవలం కొన్ని ఎంఎంటీఎస్ రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలు అందుబాటులో ఉండటం లేదు. ఉన్నా.. ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు చెబుతున్నారు.చర్లపల్లికి ఏ రైలు ఎప్పుడు వస్తుందో తెలియక ఇబ్బంది పడుతున్నామని.. ప్రయాణికులు చెబుతున్నారు. స్టేషన్‌కు వెళ్లే రోడ్లు సరిగా లేకపోవడంతో.. ప్రయాణం కష్టంగా ఉందని అంటున్నారు. రాత్రి వేళల్లో స్టేషన్ పరిసరాలు అంతగా సురక్షితంగా ఉండటం లేదు అనే భావన ప్రయాణికుల్లో ఉంది.వెస్టర్న్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, రాయదుర్గం వంటి ప్రాంతాల నుంచి చర్లపల్లికి చేరాలంటే గంటన్నర.. రెండు గంటలు పడుతోందని ప్రయాణికులు చెబుతున్నారు. ఆటో, క్యాబ్ ఖర్చు ట్రెన్ టికెట్ల కంటే ఎక్కువ అవుతోందని అంటున్నారు.చర్లపల్లి నుంచి బయల్దేరే రైళ్లు భువనగిరి, వరంగల్ వైపు వెళుతున్నాయి. దాదాపు 18 రైళ్లు బయల్దేరి.. వివిధ ప్రాంతాలకు వెళుతున్నాయి. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో ఆదిలాబాద్ నుంచి చర్లపల్లికి రైలు టికెట్ సెకండ్ సిటింగ్ రూ.175, స్లీపర్ రూ.295 ఉంది. ఆ రైలులో చర్లపల్లిలో దిగాక ఆటో, క్యాబ్‌లో తక్కువ దూరం వెళ్లాలన్నా.. రూ.300 దాకా ఖర్చు పెట్టాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. రాత్రి అయితే.. ఈ ఛార్జీలు మరీ ఎక్కువ ఉంటున్నాయని చెబుతున్నారు.వరంగల్, ఆంధ్రప్రదేశ్ వైపు వెళ్లే రైళ్లకు బదులుగా.. ముంబయి, పుణే, బెంగళూరు వైపు వెళ్లే రైళ్లను.. చర్లపల్లి నుంచి నడిపిస్తే ప్రయోజనం ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.పలు రైళ్లను చర్లపల్లి నుంచి నడపడం వల్ల సమస్యలు వస్తున్నాయని.. కొందరు ఎంపీలు సౌత్ సెంట్రల్ రైల్వే దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను గతంలో మాదిరి సికింద్రాబాద్ స్టేషన్ మీదుగా నడిపించాలని ఆదిలాబాద్ ఎంపీ కోరారు. సికింద్రాబాద్‌కు వెళ్లకపోవడం వల్ల ఆదిలాబాద్ నుంచి వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.

## గుఢచర్యానికి ట్రావెల్ విత్ జో

(మొదటి పేజీ తరువాయి)

అందించింది. సైనిక స్థావరాల దగ్గరి ప్రాంతాలను షూట్ చేసింది. లోకల్ వ్యక్తులకు ఆర్థికంగా లోబరుచుకుని.. ఫోటోలు, వీడియోలు సేకరించింది. ఈ వివరాలను కోడ్ భాషలో ఐఎస్ఐకి చేరవేసేది. ఆమె వీడియోలలోని కొన్ని వివరాలు, స్థలాల పేర్లు సైనిక స్థానాలను తెలియజేసేవిగా ఉన్నాయని దర్యాప్తులో తేలింది. 2024 చివరలో హర్యానా-పంజాబ్ సరిహద్దు వెంబడి సైనిక కదలికల గురించి సమాచారాన్ని జ్యోతి ఐఎస్‌కు పంపింది.ఇక్కడే జ్యోతి కదలికలపై మన నిఘా ఏజెన్సీలకు డౌటు వచ్చింది. భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆమె ఫోన్ సంభాషణలు, ఎన్‌క్రిప్టెడ్ సందేశాలను పసిగట్టాయి. జ్యోతి వీడియోలలో సైనిక స్థావరాల దగ్గర రికార్డైన దృశ్యాలు ఉద్దేశపూర్వకమైనవేనని నిర్ధారించారు. ఈ స్పై నెట్‌వర్క్‌లో సంబంధమున్న మరో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జ్యోతి ఫోన్, ల్యాప్‌టాప్‌లలో ఐఎస్ఐ ఏజెంట్లతో సంభాషణలు, సైనిక స్థావరాల చిత్రాలు లభ్యమయ్యాయి. ఈ ఆధారాలతో ఆమెపై అధికార రహస్యాల చట్టం, జాతీయ భద్రతా చట్టం కింద కేసులు నమోదయ్యాయి.



## అందాల పోటీలే కాదు.. అగ్ని ప్రమాదాలు పట్టించుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు కాదు రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎప్పటినుంచో వ్యాపారి కుటుంబం అక్కడే నివాసం ఉంటోంది. దురదృష్టవశాత్తూ అగ్నిప్రమాదం జరిగి, ఒకే కుటుంబంలో ఏకంగా 17 మంది చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. వారు జీవనోపాధికి దోహద పడాలంటే భారీ పరిహారం అందించి ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కుటుంబంలో జరిగిన విషాదం, మరో కుటుంబానికి జరగకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ లోనే కాదు జిల్లాల్లోనూ రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరిగిన సమయంలో తక్షణం వారికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటుంబ సభ్యులను కోల్పోయామని బాధితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. అగ్నిప్రమాదం జరిగిందని సమాచారం తెలియగానే అవసరమైన పరికరాలు లేకుండా అంబులెన్స్, అరకొర నీళ్లతో ఫైరింజన్లు వస్తే ఏం లాభమన్నారు.ఆ కుటుంబంలో 17 మంది చనిపోయినా వారు ఎలాంటి రాజకీయాలు చేయడం లేదని, తమకు చుట్టుపక్కల వారు సాయం చేశారని.. మరో కుటుంబానికి ఈ గతి పట్టకుండా చూడాలని మాత్రమే బాధిత కుటుంబం చెప్పిన విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలన్నారు. పక్కనే పోలీస్ స్టేషన్ ఉంటే అక్కడ నుండి ఇద్దరు పోలీసులు మాత్రమే వచ్చారు అంటూ బాధిత మహిళ తన గోడు కేటీఆర్‌కు వెళ్లబోసుకున్నారు. నిర్లక్ష్యం కారణంగానే వారి ప్రాణాలు దక్కలేదని, ఆక్సిజన్ మాస్కులు ఉంటే కొందరైనా బతికేవారని అన్నారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల పట్ల వివక్ష తగదు: సిఐటీయు

**పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి**

**మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులు దళితులే**

**సిఐటీయు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్.**



కుత్బుల్లాపూర్ మే 19 (వాయిస్ టుడే): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగుల వేతనాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కలిసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ పారిశుధ్య కాంట్రాక్ట్ కార్మికులు అందరూ ఎక్కువమంది దళితులేనని వారి వేతనాలు ప్రభుత్వం పెండింగ్లో పెట్టడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వం వీరి పట్ల వివక్ష చూపటం దారుణమన్నారు. ప్రభుత్వము, అధికారులు దళిత ఉద్యోగుల వేతనాలు పెండింగ్ పెట్టడం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద ఎందుకు రాదు అని ప్రశ్నించారు. ఈ విషయమై కమిషనర్ స్పందిస్తూ మా స్థాయిలో మేము ప్రయత్నం చేస్తున్నామని స్టేట్ ఫైనాన్స్ వద్ద పెండింగ్ ఉన్నదని అది ప్రభుత్వం ఎంత త్వరగా క్లియర్ చేస్తే అంత త్వరగా వస్తుందని వాపోయారు. క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల ఉన్నతాధికారులు ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క చిన్నచూపు చూడటం సరికాదన్నారు. సిఐటియుగా కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగుల వేతనాలు పెండింగ్ బాధ్యత ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర ఆర్థిక మంత్రి సామాజిక వర్గం కూడా దళిత సామాజిక వర్గమేనని , పారిశుధ్య కార్మికుల కాంట్రాక్టు ఉద్యోగుల కష్టాలను గుర్తించి కార్మికులకు వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇతర విషయాలకు సంబంధించి కార్మికులకు నెలకు రెండేసి సబ్బులు ఇవ్వాలని కోరడమైనది. అదేవిధంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి సబ్బులు, కొబ్బరినూనెను చీపుర్లు పంపిణీ చేస్తామని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. మరియు డ్యూటీలో ఉన్న కార్మికులకు ప్రమాదం జరిగినప్పుడు పనికి రాలేనన్ని రోజులు వేతనం కట్టి ఇస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పే స్లిప్పులు మరియు ఐడి కార్డులు వెంటనే ప్రిపేర్ చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సత్యనారాయణ, రాముడు లింగమ్మ అలివేలు లక్ష్మీ మనీ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుల్జార్ హౌస్‌లో 17 మంది మృతి చెందటం బాధాకరం : జగ్గారెడ్డి



వార్త తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి.. వెంటనే GHMC అధికారులను అలెర్ట్ చేశారుసీఎం అక్కడికి వెళ్తే అధికారులు డిస్టబ్ అవుతారని ఆలోచన CM చేశారు. అందుకే అధికారులు..మంత్రులను అలెర్ట్ చేసి.. సహాయక చర్యలు చేశారు సీఎం రేవంత్ఎంత చేసినా... జరగాల్సిన ప్రాణ నష్టం జరిగిపోయింది.

ప్రమాదంలో నా సన్నిహితుడి కుటుంబం కూడా ఉంది

కిషన్ రెడ్డి కూడా వచ్చాడు..బాధ్యత కదా..వచ్చాడు కేంద్రమంత్రి... అవసరం ఐతే ప్రధాని తో మాట్లాడాలి...లేదంటే నేరుగా సీఎం కి ఫోన్ చేసి సూచనలు ఇవ్వచ్చు. కిషన్ రెడ్డి ఏం చేయాలి అనేది మానేసి.బురద జల్లే పని చేశారుకేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి.గల్లి లీడర్ గా మాట్లాడారు..బాధ అనిపించిందికిషన్ రెడ్డి ఆ టైప్ కాదు.. కానీ నిన్న అలా చేసి ఉండాల్సింది కాదు.

నాక్కూడా ఆయనతో మంచి పరిచయం అయ్యింది. కేటీఆర్ చెప్పి పంపించి ఉంటాడు అని నాకో మిత్రుడు చెప్పారు. మోడీ చెప్తే వస్తాడు కానీ. కేటీఆర్ చెప్తే వస్తాడా అని అనుమానం వచ్చింది.

**17 మంది చనిపోవడం సాధారణ విషయం కాదు**

సీఎం రేవంత్ కి కూడా 17 మంది బతికించాలి అనే ఉంటది. గుజరాత్ లో వంతెన కూలి 140 మంది చనిపోయారు...రాహుల్ గాంధీ ఏమన్నా అన్నాడా మోడిని.

**కిషన్ రెడ్డి వచ్చి బురద జల్లాడు**

కిషన్ రెడ్డి భారత్ మాత యాత్ర చేశారు..మంచి యాత్ర .కానీ పటాకులు కాలిస్తే ఇద్దరు చనిపోయారు. ట్యాంక్ బండ్ లో పడి చనిపోయాడు ఓ వ్యక్తి అప్పుడు CM రేవంత్.. అయ్యో పాపం అని వదిలేశాడు కానీ కిషన్ రెడ్డి..ఎందయ్యా ఇది అనలేదు కదా. సరిదిద్దల్సింది పోయి.. ఇలా విమర్శలు చేయడం ఏంది. సీఎం కి ఫోన్ చేసి సమస్యలు ఉంటే చెప్పాల్సింది. చర్లపల్లి రైల్వే స్టేషన్ మోడీ ఆన్ లైన్ లో ఓపెన్ చేశారు. వర్షం వస్తే రేకులు ఎగిరిపోయాయి. సీఎం రేవంత్ విమర్శ చేశాడా..? బాధ్యతగా సీఎం వ్యవహారం చేశారు.. కానీ మీరు బాధ్యత లేకుండా వ్యవహారం చేస్తున్నారు.

# కె.లావణ్యకు కెమిస్ట్రీలో పీహెచ్డీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని లావణ్య కె. డాక్టరేట్ కు అర్హత సాధించారు. బయోమాక్రోమోలిక్యూల్స్ తో కూమరిన్ అనలాగ్ లను బంధించడం, వాటి యాంటీ ఆక్సిడెంట్ అధ్యయనాలపై, బయోఫిజికల్ అంతర్దృష్టులపై ఆమె సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ బిజయ కేతన్ సాహూ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ లావణ్య పరిశోధనకు మాలిక్యులర్ డాకింగ్ అధ్యయనాలు మరింత మద్దతు ఇచ్చాయని, ఆయా విధానాలపై లోతైన అంతర్దృష్టులను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అధ్యయనం నూతన కూమరిన్ ఆధారిత ఔషధ రూపకల్పనకు, లక్ష్య ఔషధ పంపిణీ వ్యవస్థలు, జీవశాస్త్రపరంగా చురుకైన హైబ్రిడ్ సమ్మేళనాలలో సంభావ్య అనువర్తనాలతో ఒక ఆశాజనకమైన పునాదిని వేస్తుందన్నారు. డాక్టర్ లావణ్య సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరిశోధన, ఆవిష్కరణలలో శ్రేష్ఠతను పెంపొందించడంలో గీతం యొక్క అచంచలమైన నిబద్ధతను ఈ పరిశోధన వెల్లడిస్తోందన్నారు.

# ట్రస్మా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

సికింద్రాబాద్, మే 19 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ మేనేజ్మెంట్స్ (ట్రస్మా) ప్రైవేటు స్కూల్లలో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయమన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే అశోక్ రెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పేద మధ్యతరగతి విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు పాఠశాలలు తెలంగాణ రాష్ట్రంలో 25% ఫ్రీ ఎడ్యుకేషన్ అమలు చేయము అన్న నిర్ణయాన్ని వెంటనే ట్రస్మా వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రైవేటు స్కూల్స్లో విద్యా హక్కు చట్టం అమలు అయ్యేంతవరకు పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వము బకాయిలు ఇవ్వడం లేదని ఈ నిర్ణయాన్ని తీసుకోవడం సరైనది కాదని అన్నారు. ప్రైవేటు స్కూల్స్లో ఇష్టానుసారంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు ఉన్నాయనీ, ఫీజుల రూపంలో కాకుండా బుక్స్ యూనిఫామ్స్ పేరుతో కూడా పెద్ద ఎత్తున దందా చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఫీజులు నిర్ణయించక ముందే వాళ్ళ ఇష్టానుసారంగా 10% నుండి 30% వరకు ఫీజులు పెంచుతున్నారనీ అన్నారు.



# ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**తెలంగాణ ఉద్యమంలో కళాకారులదె కీలక పాత్ర**


**గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాకారులకు అన్యాయం జరిగింది**

**కాంగ్రెస్ మేనిఫెస్టోలో కళాకారులకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు**

కుత్బుల్లాపూర్ మే 19(వాయిస్ టుడే): గజ్జె కట్టి ఆడిన గతికి లేని వాళ్ళమే – బాగోతాలేసిన బతుకు దెరువు లేనివాళ్ళమే, అంటూ నిరుద్యోగ కళాకారులు తమ బాధలను పాట రూపంలో వెలిబుచ్చారు, లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ యాదగిరిగుట్టలో ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళన సభ జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర క్రియాశీలకమైనదని తెలంగాణ రాష్ట్ర సిద్ధించిన వారి బతుకులు ఇంకా వెలుగు రాలేదని త్వరలో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఉద్యోగాలు వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అన్ని రకాలుగా బీసీలే వెనుకబడి ఉన్నారని వారికి న్యాయం జరిగేలా చూస్తానని, త్వరలో ముఖ్యమంత్రి గారి అపాయింట్మెంట్ తీసుకొని నిరుద్యోగుల సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు, ప్రముఖ సంఘ సేవకులు చిన్న శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తాను హైదరాబాద్ యూసుఫ్ గూడలో నిర్మించబోయే రికార్డింగ్ స్టూడియోలో నిరుద్యోగ కళాకారులకు ఉచితంగా రికార్డింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నానని, భవిష్యత్తులో సినిమా అవకాశాలు చూపిస్తానని ఆయన అన్నారు, ఏపూరి సోమన్న మాట్లాడుతూ భవిష్యత్తు ఉద్యమంలో తాను అడుగులో అడిగై ఉంటానని హామీ ఇచ్చారు. సభలో ముందుగా రాష్ట్ర నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను కళ్ళ ముందు చూపించారు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,శ్రీనివాస్ గౌడ్ అన్నలను సీఎం అప్పాయింట్మెంట్ ఇచ్చేలా మీరు కృషి చేయాలని వారిని కోరారు, యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి మీసాల గణేష్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అనుమోజ్ వెంకటేష్ , నగరగంటి కిరణ్ యాక్షన్ టీం సభ్యులు గజ్వేల్ ప్రతాప్, జువ్వాడి ప్రవీణ్, కొండ్ర కుమార్, పేరాల యాదగిరి,సలీం, రమేష్, నర్మదా, రమా, మట్టెడ కవిత, కరుణాకర్,శివశంకర్, హరికృష్ణ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణలోని 33 జిల్లాలకు సంబంధించినటువంటి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనడం గమనర్హం.

# మరో మారు దైవభక్తిని చాటుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**తెల్లాపూర్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మాణానికి 60 లక్షల రూపాయల భారీ విరాళం..**



తెల్లాపూర్: పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దేవాలయాల నిర్మాణాల అంశంలో తన దైవభక్తిని చాటుకుంటూనే ఉన్నారు. తాజాగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి 60 లక్షల రూపాయల భారీ విరాళం అందించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మించాలని కోరుతూ స్థానిక విశ్వబ్రాహ్మణులు విజ్ఞప్తి చేయడంతో.. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వంతో చర్చించి తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విలువైన స్థలాన్ని గుడి నిర్మాణానికి కేటాయించడంలో కీలకపాత్ర పోషించారు. అనంతరం దేవాలయ నిర్మాణానికి ఉడతా భక్తిగా 60 లక్షల రూపాయలు సొంత నిధులు అందించడంతోపాటు.. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించారు. సోమవారం ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులోనూ నియోజకవర్గం వ్యాప్తంగా దేవాలయం నిర్మాణాలకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల నిర్మాణానికి సైతం సంపూర్ణ సహకారం అందిస్తూ మతసామరస్యాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, శ్రీధర్ చారి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఇంద్రా రెడ్డి, వెంకటేష్ చారి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ విరాట్ విశ్వకర్మ శివాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమం

కుత్బుల్లాపూర్ మే 19 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెల గడ్డ లో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ విరాట్ విశ్వకర్మ శివాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ బి. కృష్ణమ చారీ, అధ్యక్షులు కె.శేఖర్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు జోగిని రాజు,ఆలయ జనరల్ సెక్రటరీ కే. సంతోష్ చారీ,జె. యాదగిరి చారీ,కె. జయగోపాల్ చారీ, జె. శ్రీనివాస్ చారీ,బి. శ్రీనివాస్ చారీ, బి. బాల్ చారీ, బ్రాహ్మయ్య, జె. విష్ణు చారీ, నార్లకాంటి ప్రతాప్, నార్లకాంటి దుర్గయ్య, చిత్తారి,చక్రి,అరవింద్,ఎశ్వంత్,సతీష్, అంజయ్య, వీరేశం, శివ తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 19 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రామగుండం శ్రీనివాస్ కు రూ.44,000/-, యండి. ముజీబ్ కు రూ.38,500/-, రైక శేఖర్ గౌడ్ కు రూ.60,000/-ల చెక్కులు అందజేశారు..అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..సిఎంఆర్ఆఫ్ ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా చాలా మేలు జరుగుతుందన్నారు..రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా గారి ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ విరాట్ విశ్వకర్మ శివాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ మే 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని వెన్నెల గడ్డ లో శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ విరాట్ విశ్వకర్మ శివాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి గారు పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ: సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయ కమిటీ చైర్మన్ బి. కృష్ణమ చారీ, అధ్యక్షులు కె.శేఖర్,జనరల్ సెక్రటరీ కే. సంతోష్ చారీ, జయగోపాల్ చారీ, జె. శ్రీనివాస్ చారీ,బి. శ్రీనివాస్ చారీ, బి. బాల్ చారీ, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డివిజన్ నాయకులు బేకు శ్రీనివాస్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, రాజు చారి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కలిసిన వాసవి ఎంక్లేవ్ కమిటీ

కుత్బుల్లాపూర్ మే 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వాసవి ఎంక్లేవ్ వార్డ్ నెం . 22 లోని పలు కాలనీ మౌలిక సదుపాయాల అభివృద్ధి కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తెలియజేసారు. హన్మంతన్న వాటి పరిష్కారం కోసం, కాలనీలోని అభివృద్ధి కోసం పై అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో సమస్యల్ని పరిష్కరించాలని తెలిపారు . అనంతరం కమిటీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, న్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మెడ శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ భవాని ప్రసాద్, కోశాది కారి రమేష్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్, సంశివరావు మరియు పవన్ పాల్గొన్నారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం, 20 మే 2025

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి: నాగారం ప్రశాంత్




సికింద్రాబాద్, మే 19 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యా రంగ సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో పేదలకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే రీయంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.8200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్కాలర్ షిప్ విడుదల చేయడంలో విఫలమైందని ఆరోపించారు. దీంతో విద్యార్థులు విద్యకు దూరమ్యే పరిస్థితి నెలకొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్రంలో విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రి లేకుండా సంవత్సరం నర గడుస్తున్నా నేటికీ అతిగతి లేదని వాపోయారు. బడ్జెట్‌లో విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని కోరారు. ఫీజు నియంత్రణ కమిటీని నియమించి, బడుగు బలహీన వర్గాలకు ఉన్నత విద్య అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దినెక్కిన తరువాత విద్యాశాఖను పూర్తిగా గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో విద్యా సంవత్సరం మొదలవుతున్న వేళ విద్యాశాఖ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు కనిపిస్తోందని అన్నారు. తెలంగాణలో విద్యార్థులు వారి సమస్యలు చెప్పుకోవడానికి కనీసం మంత్రి కూడా లేరని, తెలంగాణలో ఉన్న డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, ప్రొఫెషనల్ కోర్సు విద్యార్థులకు మొత్తం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాక ప్రైవేట్ కళాశాల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, దీంతో విద్యార్థులు డ్రాప్ అవుట్ అవుతున్నారని వివరించారు. బకాయిలను వచ్చేనెల మొదటి వారం లోపు విడుదల చేయనిపక్షంలో సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు ఏల్పుకొండ రామకృష్ణ, సంతోష్, మహేష్, నిఖిల్, గౌతమ్, సతీష్, హుస్సేన్, దామోదర్, హరీష్, పాషా, శ్రవణ్, వేణు, మహేష్, అనిల్, రాజేష్, వెంకటేష్, రాహుల్, నర్సింహా, రాము, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## నాలా స్లాబ్ పనులు త్వరగా పూర్తి చేయాలి...

### ఎమ్మెల్యే ముఠా గోపాల్

సికింద్రాబాద్, మే 19 (వాయిస్ టుడే ప్రతినిధి): నాలా స్లాబ్ కు సంబంధించిన పనులు నాణ్యతతో కూడుకొని, త్వరగా పూర్తి చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశించారు. సోమవారం నియోజకవర్గం లోని అడిక్మెట్ డివిజన్ ఆనంద్ నర్సింగ్ హోమ్ ఎదురుగా నాలా స్లాబ్ వర్కు పనులను పర్యవేక్షించి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి. డి.ఈ సన్నీ, ఏ.ఈ. విశేష్ లు, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహా, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సురేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్యాంసుందర్ చిట్టి, మాధవ్, రవి యాదవ్, సత్యనారాయణ, బ్రహ్మం అబ్బు బాయ్, వి ఎస్ రావు, విక్కీ, మేడి సత్యనారాయణ, లక్ష్మీపతి, మహమ్మద్, సుబ్బారావు, ధర్మ, యూనిస్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పార్వతిదేవి మరియు శ్రీ అభయాంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్

కూకట్ పల్లి, మే 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీ రోడ్డు నెంబర్ – 3, శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ సోమవారం శ్రీ పార్వతీ దేవి మరియు శ్రీ అభయాంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భముగా జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ ప్రధాన కార్యదర్శి మండలి దయాకర్, కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు కొల్లా శంకర్, పసుపులేటి ప్రసాద్, పులగం సుబ్బు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించుకున్న మహనీయుల జయంతి ఉత్సవాలు

కంటోన్మెంట్: మే 19 (వాయిస్ టుడే ప్రతినిధి ) : 2025 డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల 134 వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో సోమవారం కంటోన్మెంట్ బాలం రాయిలో ఉన్న క్లాసిక్ గార్డెన్ ఫంక్షన్ లో ఘనంగా నిర్వహించారు. సనత్ నగర్ నియోజకవర్గం మాదిగ హక్కుల పార్టీల సంఘాల ఐక్యత జేఏసీ సారథ్యంలో ఎంపిక చేసిన వారికి చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా దళిత రత్న అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఇటుక రాజు మాట్లాడుతూ... నిస్వార్థంగా సమాజానికి తమ బాధ్యతగా దళిత జాతికి సేవలందిస్తున్న వారికి ఈ దళిత రత్న అవార్డు ప్రధానంతో సమాజం పట్ల మెరుగైన సేవలు అందించడంలో ఇంకా బాధ్యత పెరుగుతుందని ఆయన అన్నారు అవార్డు అందుకున్న వారిలో మాజీ కార్పొరేటర్ సీనియర్ నాయకుడు ఏసూరి మహేష్, ఎం. రాంబాబు, రేవుల శంకర్, ఆడవెల్లి కుమార్, పల్లె సుధాకర్, పూజారి స్వామి, ఈ. నర్సింగ్ రావు, సుంకపాక రాజు , రిటైర్డ్ సిఆర్పిఎఫ్ జవాన్ బొడ్డు పరుశురాం, సుంచు యాదగిరి, కుమ్మరి రాజు, రాసళ్ళ సెల్వరాజ్, జే. నర్సింగ్ రావు (ఫోటోగ్రాఫర్), కారంగుల నరేష్



(ఆర్.టి.ఐ), ఎర్ర బాబురావు, కే. నిరంజన్, పి. మోహన్ కృష్ణ లను ఘనంగా సన్మానించి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న వారు ఉత్సవాల చైర్మన్ ఇటుక రాజుకు, వైస్ చైర్మన్ కనకరాజుకు, మాదిగ జేఏసీ నాయకులు పుల్లూరి మహేందర్, దప్పుల వేణుగోపాల్, బొడ్డు మహేష్, కొంగరి సతీష్, కుమ్మరి శంకర్, పి. చంద్రశేఖర్ (బబ్బర్)లకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని బండి రమేష్ ప్రత్యేక పూజలు

కూకట్ పల్లి, మే 19(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని మూడో రోడ్డు లోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో సోమవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఇక్కడ జరిగిన పూర్ణ హోమం ఇతర పూజా కార్యక్రమాలలో రమేష్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు ఎల్లారెడ్డి, ఎమ్మెస్ ఎన్ రాజు, నాయకులు ప్రవీణ్, నితీష్ గౌడ్ పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు అబ్దుల్ సత్తార్ మృతి..

### సంతాపం తెలిపిన జర్నలిస్టు సంఘాలు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– సీనియర్ జర్నలిస్టు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ మాజీ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ సత్తార్ (65)సంవత్సరాలు. ఇటీవల ఆయన అనారోగ్యంతో బాధపడుతూ సొమవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఇతనికి భార్య,నలుగురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. కాగా మృతి చెందిన అబ్దుల్ సత్తార్ హైదరాబాద్ లో దాదాపు 30 ఏళ్ళు వివిధ తెలుగు, ఉర్దూ పత్రికల్లో రిపోర్టర్ గా పని చేసి హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్( హెచ్ యు జె) కార్యవర్గ సభ్యుడుగా, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ డైరెక్టర్ గా పని చేశారు. గత రెండేళ్లుగా పెరాలసిస్ తో బాధపడుతున్న ఆయన సోమవారం తెల్లవారుజామున మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు.రామంతాపూర్ లోని ఇందిరా నగర్ లో నివాసం ఉంటున్న అబ్దుల్ సత్తార్ బౌతిక కాయానికి ఇదే రోజు సాయంత్రం వారి ఆచారం ప్రకారం రామంతాపూర్ మసీదులో అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు. 1995 నుంచి వివిధ పత్రికల్లో జర్నలిస్టుగా పని చేసిన అబ్దుల్ సత్తార్ అనారోగ్యంతో చనిపోవడం చాలా బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, గ్రేటర్ హైదరాబాద్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ పేర్కొన్నారు. అబ్దుల్ సత్తార్ మృతికి వారు సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ సత్తార్ మృతి పట్ల ఉప్పల్ జర్నలిస్టులు ఉప్పల్ ప్రెస్ క్లబ్లో సంతాపంను తెలియజేశారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్‌చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం ఉదయం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ సత్యాలపై నిలబడే ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వీరబ్రహ్మేంద్ర స్వామి జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆయన్ని స్మరించుకుంటూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ చారి, ఆలయ అధ్యక్షులు శ్రీశైలం, శ్రీకాంత్, శంకర్, ప్రవీణ్, విజయ్ కుమార్, నరసింహ, శివమ్ గారు మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ విద్యార్థులకు సంక్షేమ పథకాలు అందని ద్రాక్షగా మారిన పరిస్థితి


### - పాలకుర్తి శేషగిరిరావు

హైదరాబాద్, మే 19(వాయిస్ టుడే): : బ్రాహ్మణ విద్యార్థులకు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు సకాలంలో అందక, వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ (టీబీఎస్పీ)కు 2025%–%26 సంవత్సరానికి గాను 100 కోట్ల రూపాయలు మంజూరైనా, వాటిని ఉపయోగించి పథకాలు అమలు చేయడంలో విఫలమవుతోందని విమర్శించారు. విదేశీ విద్య చదువుతున్న పేద విద్యార్థులకు "వివేకానంద విదేశీ విద్య పథకం" ద్వారా 20 లక్షల రూపాయల వరకు మంజూరు చేస్తామని చెప్పినా, వాటి విడుదల ఆలస్యం కావడంతో ఆ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే "శ్రీరామానుజ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం", వేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, స్వయం ఉపాధి ప్రోత్సాహం వంటి పథకాల అమలులో జాప్యం కొనసాగుతుండటంతో, ఈ పథకాలు పేద బ్రాహ్మణులకు అందని ద్రాక్షగా మారాయని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేసి, బ్రాహ్మణుల అభివృద్ధికి సహకరించాలని శేషగిరిరావు విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో రాంబాబు, అప్పల చారి, భాస్కర్, రోహిణి, బాలకృష్ణ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితే కాంగ్రెస్లో గుర్తింపు - స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటుదాం

### - ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

పెద్దవంగర, మే 19(వాయిస్ టుడే) : కాంగ్రెస్లో కష్టపడి పని చేస్తే గుర్తింపు వస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాన్ని సోమవారం మండల కేంద్రంలోని ఓ' పక్షన్ హాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, జిల్లా పరిశీలకులు రవళిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని వారితో కలసి ప్రసంగించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కాంగ్రెస్ సత్తా చాటాలని, ప్రతి కార్యకర్త గెలుపు కోసం సైనికుల వలే కృషి చేయాలని కోరారు. ప్రజల కోసం కాంగ్రెస్ నిస్వార్థంగా సేవలు అందిస్తుందన్నారు. కొత్త ప్రాతినిధ్యానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడానికి సంస్థాగత నిర్మాణానికి కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త శక్తికిమేర చొరవ చూపాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన పెద్దవంగర మండలాన్ని అభివృద్ధి చేసి చూపుతానని, గత ప్రభుత్వం అలసత్వంతో నూతన కార్యాలయాలు ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. మండల అభివద్ధిపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు.



ఝాన్సీరెడ్డి, రవళిరెడ్డి మాట్లాడుతూ..నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో సమీకృతంగా పని చేస్తే పార్టీ బలోపేతంగా ఉంటుందన్నారు. యువతకు ప్రాధాన్యం ఇస్తూనే అనుభవజ్ఞుల సకారం తీసుకోవాలని సూచించారు. పార్టీకి సమర్థవంతమైన న్యాకత్వం ఉందని, వచ్చే ఎన్నికల్లో సులువుగా విజయం సాధించ వచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జాటోతు నెహ్రూ నాయక్, నెమరుగోమ్ముల ప్రవీణ్ రావు, శైలారావు, మురళీ గౌడ్, హరికృష్ణ గోపాల్ నాయక్, పూర్ణచందర్, సైదులు, సతీష్, ఎండీ జాను, సీతారాం నాయక్, సత్యం, దేవేంద్ర, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్




- పేదవాళ్ళను ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది.
- ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కౌశిక్ రెడ్డికి సవాల్ విసిరిన ప్రణవ్.
- ఆరోపణలు కాదు దమ్ముంటే రుజువు చేయి.
- సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక చిల్లర ఆరోపణలు..
- ఎమ్మెల్సీ గా,విప్ గా ఉండి కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఒక్కటైనా పంచావా?
- కౌశిక్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడిన ప్రణవ్

హుజురాబాద్ మే 19 (వాయిస్ టుడే): ఇందిరమ్మ ఇళ్ల విషయంలో హుజురాబాద్ నియోజకవర్గంలో ఏ వ్యక్తి డబ్బులు తీసుకున్నాడో నిరూపించాలని,చిల్లర ఆరోపణలు చేయడం కాదు దమ్ముంటే రుజువు చేయాలని సవాల్ విసిరారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.సోమవారం నాడు హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 22,48,500 విలువ చేసే 57 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా తాము పని చేస్తున్నామని, దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న పనులను పరిష్కరిస్తూ ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు.అభివృద్ధి సంక్షేమంపై మేము దృష్టి పెడుతుంటే పచ్చ కామెర్ల ఉన్నోనినికి లోకమంతా పచ్చగా కనపడ్డట్టు రీల్ స్టార్ కౌశిక్ రెడ్డి కరీంనగర్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మరో డ్రామాకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు.స్కాంలలో బీఆర్ఎస్ పార్టీ ఆరితేరిందని ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక స్కాం లు చేశారని,ఇప్పుడు అలాంటి స్కాం లకు తావు లేకుండా ప్రజలకు ఉపయోగపడే స్కీం లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రజాదరణ పొందుతుంటే అది చూసి ఓర్వలేని కౌశిక్ రెడ్డి చిల్లర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.గతంలో చెప్పినట్టుగా స్కాం ఎక్కడ జరిగిందో చూపెట్టాలని,కౌశిక్ రెడ్డి లాగా కమలాపూర్ మండలం గుండేడ్ గ్రామంలో గ్రానైట్ వ్యాపారి దగ్గర స్కాం చేసి డబ్బులు తీసుకున్నట్లు కాదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ,నియోజకవర్గంలో కొత్తగా 2వేల కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని,రెండేళ్లు ఎమ్మెల్సీ,విప్ గా ఉండి కనీసం కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఒక్కటి అయినా లబ్దిదారులకు పంచావా అని ప్రశ్నించారు?మొదటి విడతలో 3500 మంది లబ్దిదారులకు రాజకీయాలకు అతీతంగా ఇళ్లు కేటాయించామని,ఈ సందర్భంగా ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని,నియోజకవర్గంలో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినట్టు మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా వారికి ఇందిరమ్మ ఇళ్లు అల్లాట్మెంట్ కూడా నిలిపివేస్తామని హెచ్చరించారు.రాబోయే రెండు,మూడు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు కూడా ప్రారంభం అవుతాయని అన్నారు.గుంట భూమి లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో చోటు కల్పిస్తామని ఇప్పటికే సంబంధిత మంత్రులకు పూర్తి వివరాలు అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు,యూత్ కాంగ్రెస్, సేవాదళ్, సోషల్ మీడియా, సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## లక్ష రూపాయల LOC అందజేసిన ఎమ్మెల్యే నాయిని

కాజీపేట, వాయిస్ టుడే: కాజీపేట బాపూజీ నగర్ కి చెందిన దిద్ది నిర్మల ఇటీవల మోకాలు చికిత్స కోసం నిమ్స్ హాస్పిటల్ లో చేరగా స్థానిక నాయకులు సిరిల్ లారెన్స్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే భాధితురాలి చికిత్స కొరకు 1లక్ష రూపాయల %బూజ% మంజూరు చేయించి సోమవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతులమీదుగా %బూజ% కాపీ అందజేశారు. ఈ సందర్భంగా చికిత్స కొరకు %బూజ% మంజూరు చేయించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి బాధిత కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిరిల్ లారెన్స్, దొంగల కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలపై పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

### ప్రజావాణికి 86 వినతులు

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను స్వీకరిస్తూ ఆ సమస్యలపై పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 86 వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## త్రివర్ణమయమైన ఓరుగల్లు

### సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 19 : సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వరంగల్ పోస్ట్ ఆఫీస్ నుండి పోచమ్మ మైదానం వరకు ఏర్పాటు చేసిన ఈ తిరంగా యాత్ర లో రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్లు, రక్షణా రంగంలో పనిచేసిన నిపుణులు, విద్యార్థినీ - విద్యార్థులు, కుల - మత - ప్రాంత - భాష - వయో భేషజాలతో సంబంధం లేకుండా ప్రజలందరూ భుజం భుజం కలిపి ఈ తిరంగా యాత్ర లో పాల్గొని ర్యాలీ నీ ఘనవిజయం చేయడం జరిగింది.

ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుబెట్టి, పాకిస్తాన్ దాడిని తిప్పి కొట్టి, తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా భారత దేశ క్షేమం కోసం, భారతీయుల రక్షణ కోసం పోరాడిన వీర సైనికులకు కృతజ్ఞతలు తెలుపుతూ, వందే మాతరం అంటూ తల్లి భారతి పాదాలను ముద్దాడిన వరంగల్ వాసులు.

ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారు మాట్లాడుతూ.. మోడీ సర్కార్ పాకిస్తాన్ కు గట్టి సమాధానం చెప్పిందన్నారు. ఆ దాడిలో వందమందికి పైగా టెర్రరిస్టులు హతమయ్యారు. ఆపరేషన్ సింధూర్ సక్సెస్ అయ్యిందని చెప్పారు. భారత్‌పై కన్నేసిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సింధూర్‌తో బుద్ధి చెప్పిన తర్వాత దేశ సమైక్యత, సమగ్రతను చాటి చెప్పేందుకు ఈ తిరంగా ర్యాలీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదులు భారత్ వైపు కన్నెత్తి చూడకుండా జవాబిచ్చారన్నారు. భారత్‌పై దాడులు చేస్తే ఊరుకోమని, తరమితరిమి కొడుతామని హెచ్చరించారు. దేశ భద్రత, దేశ ప్రజల రక్షణ కోసం సరిహద్దుల్లో కవచంగా మారి కాపలా కాస్తున్న వారికి మేం అండగా ఉన్నామని పేర్కొన్నారు.మువ్వన్నెల జెండాలు, పౌరుల భారత్ మాతాకి జై అంటూ చేస్తున్న నినాదాలతో ఓరుగల్లు దేశభక్తికి చిహ్నంగా మారిపోయింది.ఈ కార్యక్రమం లో పార్టీ లకు అతీతంగా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మార్కెట్ల చట్టసవరణ తిరస్కరించండి



తొర్రూరు, మే 19 వాయిస్ టుడే : కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విడుదల చేసిన వ్యవసాయ మార్కెట్ల చట్ట సవరణ ముసాయిదాను భారత రైతాంగం తిరస్కరించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. డివిజన్ కేంద్రమైన తొర్రూర్ లో సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్కేయం)కరపత్రం నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు తన పండించిన పంటకు చట్టం తేవడంలో నరేంద్ర మోడీ సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతు తన పండించిన పంటలకు మార్కెట్లో అమ్ముకోవడానికి ఉన్న వ్యవస్థను మార్చి అదానీ,అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ధర నిర్ణయంలో గాని, తూకాలలో జరిగే అక్రమాలను గాని, పండించిన పంటకు డబ్బులు కొనుగోలుదారు ఇవ్వకుంటే అడిగే హక్కు లేకుండా చట్ట సవరణ ముసాయిదా ఉందని ఆరోపించారు. ఇప్పటికే పుటేడు కష్టాలలో దినదిన గండంగా బతుకుతున్న రైతాంగం ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడుతూ అక్కడ రైతులకు నిలువ దోపిడి తప్పదా అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల పరిష్కారానికి ఈనెల 20న నిరసన ప్రదర్శనలు, జూన్ 9న గ్రామీణ భారత్ బంద్ లు జయప్రదం చేయాలని వీరన్న పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంల్ మాల్ మాస్ లాంటి డివిజన్ నాయకులు ఊడుగుల రాములు, జక్కుల యాకయ్య ,గద్దల వెంకటయ్య, గజ్జి యాకయ్య ,దొడ్డ కేశవులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్, తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## గ్రామాల్లో రోడ్లపై ధాన్యం, విత్తనాల ఎండబెట్టిన రైతులపై చర్యలు మరియు నోటీసు అందవేత

జమ్మికుంట మే 19 (వాయిస్ టుడే): జమ్మికుంట మరియు పరిసర గ్రామాల్లో ప్రధాన రహదారులపై ధాన్యం, విత్తనాలను ఎండబెట్టిన ఘటనలపై అధికారులు స్పందించారు. వెంటనే గ్రామాలను సందర్శించిన వారు, సంఘటన చోటు చేసుకున్న ప్రాంతాల్లో రైతులకు కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజా రవాణాకు అడ్డంగా మారుతున్న రహదారులపై ధాన్యాన్ని ఎండబెట్టడం నిషిద్ధమని స్పష్టం చేస్తూ, 24 గంటల్లోపు తీసివేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టమైన నోటీసులు ఇచ్చిన పోలీసులు. గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులను కూడా ఈ విషయంపై సమాచారం ఇచ్చి, గ్రామాల్లో మైక్ లో ప్రచారం చేస్తూ తద్వారా ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నోటీసుల ప్రతులను తహసీల్దార్ (MRO), మండల అభివృద్ధి అధికారి (MPDO) లకు కూడా పంపించారు.



## పట్టణ ప్రజల మన్ననలు పొంది మొదటి వార్షికోత్సవం జరుపుకున్న డి కే మార్ట్

జమ్మికుంట మే 19 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల డీకే మార్ట్ మార్కెట్ లో ప్రజల మన్ననలు పొందుతూ సరుకులలో నాణ్యత, తక్కువ ధరలతొ ప్రజల మన్నన పొందుతూ, షాపు యజమాని బూర కరుణాకర్ ధనలక్ష్మి ఇద్దరూ కష్టపడుతూ ఈ రోజున జమ్మికుంటలో వ్యాపార రంగంలో డీలర్సు డిస్ట్రిబ్యూటర్స్ ల సహాయ సహకారాలతో జమ్మికుంట పట్టణంలో నెంబర్ వన్ సూపర్ మార్కెట్ గా పేరు సంపాదించుకున్నది. సోమవారం రోజుకు మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు చేతుల మీదుగా కేక్ కట్ చేసి తోటి వ్యాపారులు వినియోగదారులతో అందులో పని చేస్తున్న వారితో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ నాతో నలుగురి జీవనోపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఈ షాపును పెట్టానని కరుణాకర్ అన్నారు, తమ ఆహ్వానాన్ని స్వీకరించి వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న, పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్,మండల అధ్యక్షులు పరుశరామ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, గూడెం సారంగపాణి, కూతటి రాజయ్య, పూదరి శివ, సలీం, పెద్ది కుమార్ కార్యకర్తలు వినియోగదారులు సుమారు 150 మంది పాల్గొన్నారు.

## పదవి భాధ్యతలు చేపట్టిన ఏడిఎన్

కాజీపేట, వాయిస్ టుడే: టీ.ర్.డి ట్రాక్ మిషన్ డిపార్ట్మెంట్ కి నూతనంగా వచ్చినా ఏడిఎన్ నరసింహారావు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉద్యోగులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మరియు రైల్వే యూనియన్ ల నాయకులు ఏడిన్ నరసింహారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఇమ్రాన్ హైమద్, కోదాటి దిలీప్, మహేశ్వర్ రెడ్డి, సీనియర్ టెక్నీషియన్ ఎం.డి ఇక్బాల్, నార్లగిరి సంపత్, శంకర్, రఫీ, కార్తిక్ తులసి రామ్, శంకర్ వసిస్ట్, నారాయణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.





## ఆదర్శప్రాయుడు పుచ్చలపల్లి సుందరయ్య

**సిపిఎం మండల పార్టీ కార్యదర్శి యాకూబ్**

తొర్రూరు, మే 19 వాయిస్ టుడే : దేశంలోని బడుగు బలహీన నిరుపేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శప్రాయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం తొర్రూరు మండల పార్టీ కార్యదర్శి ఎండి యాకూబ్ కొనియాడారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండి యాకూబ్ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 1936లో వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం వారి యొక్క జీవన విధానం మెరుగుపడాలని వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తన జీవితం మొత్తం కూలీల కొరకు, దేశంలోని నిరుపేద ప్రజల కోసం అంకితమిచ్చి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపి దేశ ప్రజల కోసం పిల్లల్ని కూడా కనకుండా తన జీవితాన్ని మొత్తం దేశానికి అంకితం ఇచ్చాడని, ఆయన జీవితాన్ని ఇప్పుడున్న యువత ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీలో పని చేసే కూలీల సమస్యలు పరిష్కరించాలని ఉపాధి హామీపై కేంద్ర ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందని, ఈ విధానాలపై భవిష్యత్తులో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, మార్క సాంబయ్య, డొనక దర్గయ్య, పార్టీ సభ్యులు తాళ్ల వెంకటేశ్వర్లు, పెరమళ్ళ మధుబాబు, బండారి కొండయ్య, వరలక్ష్మి, శోభ, శ్రీలత, షమీన, అమీనా తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ ( వాయిస్ టుడే ) మే 19 : జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వినతులు స్వీకరించడమైనది. వివిధ సమస్యల పై అర్జీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి వారి సమస్యల పై తమ దరఖాస్తులు సమర్పించారు. జిల్లా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పరిష్కరించలేని దరఖాస్తులను అందుకు కారణాలను దరఖాస్తుదారునికి తెలియపరచాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారుల సూచించారు.

ప్రజావాణి లో వివిధ శాఖల వారీగా మొత్తం 128 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ సమస్యలపై 54, పిడి హౌసింగ్ మున్సిపాలిటీ-7, దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు ఆసంబంధించిన 46దరకాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, త్రాగునీటి సమస్య తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డి సి ఓ నీరజ డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ లు ఇక్బాల్ నాగేశ్వర్ రావు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఇన్నర్ రింగ్ రోడ్ పనులను పరిశీలించిన కుడా చైర్మన్

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: హైదరాబాద్, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, నర్సంపేట, ఖమ్మం మీదుగా వచ్చే భారీ వాహనాలు వరంగల్, హనుమకొండ నగరంలోకి రాకుండా దారి మళ్లించేందుకు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) ఆధ్వర్యంలో ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్ఆర్) పనులు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం కుడా వైస్ ఛైర్మన్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు లతో కలిసి కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాయుడు పెట్రోల్ పంప్ నుండి గవిచెర్ల క్రాస్ రోడ్, స్థంబంపల్లి, కట్టమల్లన్న, కోటి లింగాలు, ఏనుమాముల ఏరియాల్లో ఇన్నర్ రింగ్ రోడ్ పనులను పరిశీలించి మధ్య మధ్యలో నిలిచిపోయిన పనులను టెండర్ల ప్రక్రియ పూర్తి అయినందున త్వరగా పూర్తి చేయాలని ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సంబందిత అధికారులకు సూచించారు.

## ఖబర్దార్ బి ఆర్ ఎస్ నాయకులారా మంత్రి కొండా సురేఖ ను ట్రోల్ చేసి మాట్లాడితే బట్టలూడదీసి కొడతాం..

**రేణుకుంట్ల శివకుమార్**



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 19: గత కొన్ని రోజులుగా తెలంగాణ మంత్రి కొండా సురేఖ మాట్లాడిన కొన్ని వీడియోలను బి ఆర్ ఎస్ నాయకులు ఎడిట్ చేసి ట్రోల్ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ వరంగల్ తూర్పు S.C సెల్ అధ్యక్షుడు రేణుకుంట్ల శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి మా మంత్రి కొండా సురేఖ గత 10 సంవత్సరాలు గా బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మంత్రులు చేసిన అవినీతి నీ ప్రజలకు వివరిస్తున్న క్రమంలో మంత్రి సురేఖ మాట్లాడినటువంటి వీడియోలను ఎడిట్ చేసి ట్రోల్ చేస్తున్న సిగ్గుమాలిన పేయిడ్ బి ఆర్ ఎస్ సోషల్ మీడియ ను హెచ్చరిస్తున్నామని, మంత్రి పై ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తే వూరుకునేది లేదనీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు కొండా అభిమానుల ఆగ్రహానికి గురికాక తప్పదనీ ఇలాంటి చర్యలు ఎవరు చేసినా నడిరోడ్డు పై బట్టలు ఊడదీసి కొడతామని రేణికుంట్ల శివకుమార్ హెచ్చరిస్తు మాట్లాడారు.

# ఇంటర్, ఎస్సెస్సీ పరీక్షలు పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్ ( వాయిస్ టుడే ) మే 19 : జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ఇంటర్, ఎస్సెస్సీ పరీక్షల సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ , ఇంటర్మీడియట్ హైయర్ ఎడ్యుకేషన్ అధికారి మరియు జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ శ్రీధర్ సుమన్ లు పాల్గొన్నారు. ఈ నెల 22 నుండి 28 వరకు నిర్వహించబోయే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు మరియు జూన్ 3 నుండి 13 వరకు నిర్వహించే పదవతరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సంబందింత అధికారులతో కలసి పరీక్షల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సప్లమెంటరీ పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షాల సమయానికి ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ మ్యాప్ ద్వారా నడిపించే చర్యలు తీసుకోవాలని, ఉదయం, మధ్యాహ్నం రెండు సమయాల్లో పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థులు వడదెబ్బకు గురి కాకుండా సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, పరీక్ష కేంద్రాల్లో సెల్ ఫోన్ గాని ఇతర సాంకేతిక గాడ్జెట్ లను ఎవరు తీసుకురాకుండా చూసే బాధ్యత సిఎస్, డి ఓ.లదే బాధ్యతని అన్నారు.

జిల్లాలోని పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్యం, విద్యుత్, ఆర్టీసీ, పోస్టల్ శాఖ అధికారుల సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 16 పరీక్షా కేంద్రాల్లో జరుగనున్నాయని, ప్రథమ సంవత్సరం జనరల్ 2818, ఒకేషనల్ 317 మొత్తం 3135 విద్యార్థులు,

### ద్వితీయ సంవత్సరం..

జనరల్ 1827, ఒకేషనల్ 238 మొత్తం 2065 మంది విద్యార్థులు పరీక్షలలో హాజరు కాగా జిల్లా వ్యాప్తంగా సప్లమెంటరీ పరీక్షలు మొత్తం 5200 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.


పరీక్షల పర్యవేక్షణకు గాను జిల్లా పరీక్షల కమిటీ, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్, 16 మంది చీప్ సూపరింటెండెంట్లు, 16 మంది డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించినట్లు అయన తెలిపారు.

సీసీ కెమెరాల పర్యవేక్షణలో బోర్డు నుండి కమాండ్ కంట్రోల్ రూం ఆధ్వర్యంలో గట్టి నిఘా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ శ్రీధర్ సుమన్ తో పాటు డీఈసీ సభ్యులు మాధవరావు,విజయ నిర్మల, స్కూల్ ఎడ్యుకేషన్ డీఈఓ జ్ఞానేశ్వర్ వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

## సుందరయ్య ఆశయాలు సాధించాలి: మల్లు



సూర్యాపేట , మే 19(వాయిస్ టుడే ప్రతినిధి ). పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి, జే నరసింహారావు,వీరబోయిన రవి,మేకనబోయిన శేఖర్, మద్దెల జ్యోతి,దనియకుల శ్రీకాంత్ నాయకులు సాయికుమార్,పిండిగ నాగమణి,చిట్లెంకి యాదగిరి, వజ్జే శ్రీను,రణపంగ కృష్ణ,మేకనబోయిన సైదమ్మ, షేక్ జహంగీర్,అక్కినపల్లి వినయ్, కడెం లింగయ్య కామ్రేడ్ శ్రీనివాస్, కంచుగట్ల శ్రీనివాస్, నాగేందర్ రెడ్డి తదితరులు...



**చేవెళ్ల.. మే19 (వాయిస్ టుడే)శంకర్ పల్లి మునిసిపాలిటి రామంతపూర్ గ్రామ సమీపంలో శ్రీ శంభో మహాదేవ పార్వతిదేవి గణపతి, సుబ్రమణ్యస్వామి శివలింగం, నంది మరియు ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.**



## మేరు కులదైవ శ్రీ శంకర దాసమయ్య స్వామి ప్రతిష్టాపన ఉత్సవాలు

మల్లాపూర్.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మే19: మేరు కుల దైవమైన శ్రీ శంకరాదాసవయ్య స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మేరు కులస్తులు మహిళలు భక్తులు.. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని మేరు సంఘం ఆధ్వర్యంలో శ్రీ శంకర దాసమయ్య సహిత శివ పంచాయతన విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆలయంలో ప్రతిష్టాపన ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించినట్లు తెలిపారు. ఉత్తమ విగ్రహాలు శోభయాత్ర పుణ్యాహ వాసనం రక్త బంధం. అఖండ దీపారాధన నిత్య హోమం జలధివాసం. 19 యంత్రస్థాపన విగ్రహ ప్రతిష్టాపన కళ్యాణం బోనాలు పూర్ణహుతి మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సంఘం అధ్యక్షుడు రామగిరి లింబాద్రి,క్యాషియర్ వెన్నం ప్రభాకర్,ఉపాధ్యక్షుడు గట్ల రవి, సహాయ కార్యదర్శి ఓదెల తిరుపతి,సత్తార్ రాములు, గట్ల పెద్ద నరసయ్య,గట్ల బుచ్చన్న, రామగిరి లింబాద్రి, గట్ల భూమ నరసయ్య,రామగిరి కిషన్,గట్ల రాజు,మేరు సంఘం మాజి రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ రాగిళ్ల సత్యనారాయణ,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాపర్తి వినోద్, రాపర్తి సత్తయ్య,మెటుపల్లి మేరు సంఘం అధ్యక్షుడు రామగిరి సత్యం,ఉపాధ్యక్షుడు రామగిరి కార్తీక్,ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి అంజయ్య,క్యాషియర్ రాపర్తి ఈశ్వర్,కొడిగంటి లింబాద్రి,పోల్కం రాములు,రాపర్తి చిరంజీవికొట్టురి యుగంధర్,మల్లాపూర్ మహిళా సంఘం అధ్యక్షులు వెన్న సుజాత,మ్యాతరి విజయ,మ్యాతరి స్వప్న,గట్ల లావణ్య,సింగు వసుంధర,గట్ల పద్మ,ఓదెల మానస, పోల్కం ఉమా,రాజేశ్వరి రాచర్ల సుజాత,వరగంటి వరలక్ష్మి తదితరులు మహిళలు,సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విలువలు కలిగిన రాజకీయాలకు సుందరయ్య నిలువెత్తు నిదర్శనం

**విచ్ఛిన్నకర రాజకీయాలను నిరోధించడానికి నేటితరం వర్తమాన సుందరయ్యలు కావాలి.**

**సుందరయ్య వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే19: విలువలు కలిగిన రాజకీయాలకు సుందరయ్య నిలువెత్తు నిదర్శనమని,విచ్ఛిన్నకర రాజకీయాలను నిరోధించడానికి నేటితరం వర్తమాన సుందరయ్యలు కావాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

స్థానిక మంచికంటి భవన్లో దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం జరిగింది.ముందుగా సుందరయ్య చిత్ర పటానికి మచ్చా వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. సుందరయ్య భూస్వామి కుటుంబంలో పుట్టి కూడా చిన్ననాటి నుంచి అంటరానితనం కుల వివక్ష అసమానతలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. పదమూడు ఏళ్ల వయసులోనే గాంధీజీ పిలుపుతో జాతీయ ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు. జాతీయ ఉద్యమంలో పనిచేస్తున్న క్రమంలో కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడై దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించాడని అన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం దళితుల కొరకు ఊరు ఉమ్మడి బావిలను ఏర్పాటు చేయడం సైకిల్ పై మద్రాసు వెళ్లి కిరాణా సరుకులు తెచ్చి తాను కొన్న ధరలకే దళితులకు అమ్మడం లాంటి కృషి చేశారని కొనియాడారు. కుల వ్యవస్థను వ్యతిరేకించిన తాను తన పేరు చివర ఉన్న రెడ్డి ప్రధాని తొలగించి సుందరయ్యగా పేరు మార్చుకున్నారని తెలియజేశారు. భూస్వామి కుటుంబంలో పుట్టి తన వాటాకు వచ్చిన వందల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసిన గొప్ప కమ్యూనిస్టు యోధుడని తద్వారా పేదలు ఆత్మగౌరవంగా బతకాలంటే భూమి కీలకమైనదిగా తాను పదేపదే చెబుతూ వచ్చారని దాని కోసం భారతదేశంలో భూసంస్కరణలు అమలు జరగాలని చట్టసభల్లో పదేపదే లేవనెత్తారని ఆయన గుర్తు చేశారు. మహత్తర వీర



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి బాంచన్ దొరా నీ కాళ్లు మొక్కుతా అనే బానిస విధానానికి వ్యతిరేకంగా కవులు రైతులు వ్యవసాయ కార్మికులు పేదలను ఐక్యం చేసి ఎర్రజెండా నాయకత్వంలో పోరాటాలు నిర్వహించి నైజం నవాబును తరిమి కొట్టిన ధీరుడు అని కొనియాడారు. ప్రజలనే తమ పిల్లలుగా భావించి దేశానికి సేవ చేయాలంటే స్వార్థ భావనలు ఉండకూడదని ఉద్దేశంతో పిల్లల్ని కూడా కనకుండా తన జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేసిన గొప్ప ప్రజానాయకుడు సుందరయ్య అని అన్నారు. రాజకీయాలు అంటే ప్రజల బతుకులు మార్చేగా ఉండాలని రాజకీయాలలో విలువలు ఉండాలని తాను ఆచరించి నేటి భారత రాజకీయ ముఖచిత్రంపై ఒక చెరగని ముద్రగ సుందరయ్య ఉన్నారని కొనియాడారు. విలువలు కలిగిన రాజకీయ జీవితానికి సుందరయ్య నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. నేడు విచ్ఛింది కర మతోన్మాద రాజకీయాలు ప్రజలను విభజిస్తున్న సమయంలో దేశ ప్రజల ఐక్యత కొరకు విచ్ఛిన్నకర మతోన్మాద రాజకీయాలను ఓడించడానికి నేటితరం వర్తమాన సుందరయ్యలు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సుందరయ్య కోరుకున్న దోపిడీ లేని పేదోడి రాజ్యాన్ని స్థాపించడానికి చివరిదాకా ఎర్రజెండా ఎర్రజెండా బాటలో పోరాడటమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎంఎన్ రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు సంతకూరు లక్ష్మి నందిపాటి రమేష్ నాయకులు నాగకృష్ణ ఎంఎస్ ప్రకాష్ రమేష్ బాబు ఎన్ఎస్ రాజు కొలిపాక వెంకటేశ్వర్లు బాలకృష్ణ రాములు రఘు సంధ్య నాగదుర్గ రమ భారతి రామకోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా లోని మైన్స్ రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే19: సోమవారం కొత్తగూడెం ఏరియా లోని మైన్స్ రెస్క్యూ స్టేషన్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) బి. రోహిత్ రాజు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు రెస్క్యూ ఆపరేషన్ కి సంబంధించిన ఎక్విప్మెంట్ (పరికరాలు) గురించి మైన్స్ రెస్క్యూ స్టేషన్ ఇంచార్జ్ అనంత రామయ్య ని అడిగి తెలుసుకున్నారు అలాగే సింగరేణి నందు ఇతర ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్ చేసిన సమయంలో ఏ ఏ జాగ్రత్తలు తీసుకుంటారో, రెస్క్యూ ఆపరేషన్ కి వెళ్ళే వారు ఎటువంటి రక్షణ పాటిస్తారో క్లుప్తంగా వివరించారు.

ఇంతకు ముందు జరిగిన సంఘటనలు గురించి వాటిని చాకచక్యంగా చేపట్టిన పనుల గురించి తెలుసుకొని ఎస్పీ రోహిత్ రాజ్ రెస్క్యూ టీమ్ నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు డి.ఎస్.పి రహమాన్, సిఐ రమేష్ కుమార్, ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, మెన్స్ రెస్క్యూ స్టేషన్ ఇంచార్జ్ అనంత రామయ్య, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి.తౌరియా, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యు.అభిలాష్ , మైన్స్ రెస్క్యూ స్టేషన్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతికి ప్రతిబింబం మ్యూజియం

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



భద్రాచలం, మే 19. (వాయిస్ టు డే): గిరిజనుల జీవన విధానాలు, సాంస్కృతిక సాంప్రదాయాలు బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేసినట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. పాతతరం అన్ని వస్తువులను సేకరించి మ్యూజియమును ప్రారంభించడం జరిగిందని సందర్శకుల నుండి మంచి స్పందన రావడంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దంపతులు, యూనిట్ అధికారులు, సందర్శకుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మ్యూజియం సందర్శనకు వచ్చిన చిన్నపిల్లలు మరియు పెద్దల యొక్క మ్యూజియంలో పొందుపరిచిన గిరిజన కల్చర్ యొక్క కళాఖండాలను వారి మనసులోని మనోభావాలను అడిగి తెలుసుకున్న, అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల యొక్క జీవన విధానాలు సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు రాబోయే తరాలకు గుర్తు చేసే విధంగా ట్రైబల్ మ్యూజియంను ఏర్పాటు చేసి గత నెల ఏడో తారీఖు నాడు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులు మీదుగా ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎక్కడ ఇటువంటి మ్యూజియంలు లేవని, పిల్లలనుంచి మొదలుకొని పెద్దల వరకు ఆటవిడుపుగా, ఆహ్లాదకరంగా ఉండడానికి పిల్లలకు క్రీడ పరికరాలు, యువకులకు బాక్స్ క్రికెట్, బీచ్ వాలీబాల్, వయసు పైబడిన వారికి జిమ్ పరికరాలతో పాటు మ్యూజియంలో పాత తరం గిరిజనులు వాడిన పరికరాలు పాత ఇండ్లు, వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయం చేసే పద్ధతి, గిరిజనుల పూజా విధానాలకు సంబంధించిన అన్ని కళాకృతులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు మ్యూజియం సందర్శనకు పర్యాటకులు, దేవస్థానమునకు వచ్చే భక్తులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పిల్లలతో కలుపుకొని వెయ్యి మందికి పైగానే సందర్శిస్తున్నారని, సందర్శకుల ఉత్సాహాన్ని వారి యొక్క అభిమానాన్ని గిరిజనుల కల్చర్ల పట్ల చూపుతున్న ఆదరణను దృష్టిలో పెట్టుకొని, ఈ యొక్క మ్యూజియమును మరింత అభివృద్ధి చేయడానికి 15 రోజులలో ప్రత్యేకంగా కల్చరల్ ప్రోగ్రాములు, మ్యాజిక్ షోలు, మిమిక్రీ ప్రోగ్రాములు, ఆట,పాటల పోటీలు వంటి కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, గిరిజన మ్యూజియంలోని పాత తరం కళాఖండాలు తిలకించడమే కాక ఎటువంటి కల్తీ లేని గిరిజన వంటకాలు తయారు చేసి సందర్శకులకు సరసమైన ధరలకు అందించడానికి ఐదు ప్రత్యేకమైన గిరిజన స్టాల్స్ ఏర్పాటు చేశామని, పర్యాటకులు సందర్శకులు ఆ గిరిజన వంటకాలు కూడా కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా ఆస్వాదిస్తున్నారని, ఈ మ్యూజియం ఏర్పాటు చేసినందుకు ఒక ఐదు ఆదివాసి గిరిజన కుటుంబాలకు ఉపాధి కల్పించామని సంతృప్తి మాకు కలిగిందని, జిల్లాలోని ప్రజలు మరలా మరలా వచ్చి ఈ మ్యూజియంను కనులారా తిలకించి, మ్యూజియం మరింత అభివృద్ధికి ఆదరణ ఇస్తున్న ప్రజలకు అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా మరి ఒకసారి శు భాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అనంతరం ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ను పర్యాటకుల సమక్షంలో ఐటిడిఏ యూనిట్ అధికారులు ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ ఓ భాస్కరన్, మేనేజర్ ఆదినారాయణ,జేడీఎం హరికృష్ణ, ఐటీడీఏ సిబ్బంది రాందాస్, మాధవి, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి పాల్గొన్నారు.



## న్యాయశాఖ ఉద్యోగి మృతికి సంతాపం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే19 : కొత్తగూడెం న్యాయస్థానంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్. రుక్మిణి ఆదివారం నాడు అకాల మరణం పొందాలని, ఆమె మృతికి సంతాపంగా సోమవారం మధ్యాహ్నం కొత్తగూడెం న్యాయశాఖ ఉద్యోగ సంఘ ఆధ్వర్యంలో, జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్లో సంతాప సభ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ "రుక్మిణి ప్రారంభం నుంచి ఎంతో సౌమ్యంగా, మర్యాదగా ఉండేవారు. ఎవరినీ బాధ పెట్టకుండా, క్రమశిక్షణతో తన పనిని నిబద్ధతతో చేసుకునేవారు. వారి కుటుంబంతో నాకు మంచి పరిచయం ఉంది. ఆమె మృతి వారి కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి మనస్ఫూర్తిగా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారం కార్యదర్శి ఎం. రాజేందర్, స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెందు రాజమల్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ బార్ తరపున ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అలాగే బార్ ఉపాధ్యక్షులు జనపరెడ్డి గోపికృష్ణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, న్యాయశాఖ ఉద్యోగులు రామి శెట్టి రమేష్, లగడపాటి సురేష్, నిమ్మల మల్లికార్జున, దీకొండ రవికుమార్ కోర్టు సిబ్బంది నరేష్, ప్రమీల, మీనా కుమారి తదితరులు పాల్గొన్నారు. అంతిమంగా, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, సభలోని ప్రతి ఒక్కరు రెండు నిమిషాలు మౌనం పాటించారు.



## నకిలీ విత్తనాలమ్మితే చర్యలు తప్పవు

### హుజూర్నగర్ సీఐ చరమంద రాజు

హుజూర్ నగర్ మే 19 (వాయిస్ టుడే ప్రతినిధి): రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు నకిలీ విత్తనాల విక్రయంపై కఠినంగా వ్యవహరిస్తామని హుజూర్నగర్ సీఐ జి చరమంద రాజు హెచ్చరించారు. సోమవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని వరి విత్తన తయారీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలపు సాగు సీజన్ ప్రారంభానికి ముందు నుంచే ముందస్తు జాగ్రత్త చర్యలుగా విత్తన కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చర్యలు తప్పవని, అలాంటి కంపెనీలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విత్తన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే, చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తన తయారీదారులు రైతుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదన్నారు. త్వరలో మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టబోతున్నామని, ప్రతి విత్తన కేంద్రాన్ని సరిచూడనున్నామని ఆయన తెలిపారు. ప్రతి వరి విత్తన రకం పై వ్యవసాయాధికారులతో సర్టిఫికేషన్ తప్పనిసరని, వ్యవసాయ అధికారుల సర్టిఫికేషన్ లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విత్తన స్టాక్‌లు, లాట్ లు, స్టాకు రిజిస్టర్లు, లైసెన్స్‌లు తదితర వాటిని పరిశీలించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో గరిడేపల్లి వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్, ఎస్సై చలికంటి నరేష్, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతును బెదిరించి అక్రమంగా మట్టి తరలిస్తున్న దళారులు





భీమదేవరపల్లి, మే 19,( వాయిస్ టుడే ప్రతినిధి): భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో ఫుడ్ కార్పొరేషన్ పేరు మీద గత ప్రభుత్వం రైతుల దగ్గర 200 ఎకరాల భూమిని సేకరించి స్థానికంగా ఉన్నటువంటి రైతులకు న్యాయం చేస్తాం అని దాదాపు 25 ఎకరాలు సామాన్య రైతులకు డబ్బులు కూడా కట్టించకుండా అన్యాయం జరిగింది. కనీసం పట్టించుకోలేని ప్రభుత్వం గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం గత 1 సంవత్సరం నుండి గట్లనర్సింగాపూర్ గ్రామంలోని ప్రజలకు రాత్రి పొద్దున నిద్ర పోకుండా ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారు. శుభం కంపెనీ కి మట్టి సప్లై చేస్తూ రైతులకు ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారు. యాజమాన్యం ఇష్టను రీతిలో రైతుల పై మాటలతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. గట్లనర్సింగపూర్ గ్రామానికి సంబంధించిన రైతు భూమి నుండి మట్టి టిప్పర్ లను నడుపుతూ రైతునే ఇబ్బంది కి గురి చేస్తున్నారు. రైతు నా పంట నష్టం జరుగుతుంది. నా పొలం రోడ్డు నుండి పోకుండ్రి అని మొర్రా అని మొత్తుకున్నా రైతుకు ఇబ్బంది చేస్తూ గట్లనార్సింగపూర్ గ్రామ ప్రజలకు ఇబ్బంది పెడుతూ మాకు అండా దండ ఉంది మాతో పెట్టుకోకు అని బెదిరించి నీ సంగతి చెప్తా అని రైతు ను బెదిరించడం ఎంత వరకు సభవు అని ఈ ప్రభుత్వం ను ప్రశ్నిస్తున్నా జనగాం రాజయ్య అనే రైతు తన ఆవేదనను వ్యక్తం చేస్తున్నాడు.




## పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతికి ఘననివాళి

హుజూర్ నగర్ మే 19( వా యి స్ టు డే ప్రతి నిధి): తన జీవితాన్నీ చరిత్రగా చెప్పుకునే విధంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని, సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ శిల్పకళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో కామ్రేడ్ సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సోమయ్య గౌడ్ మాట్లాడుతూ.. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అవిశ్రాంత పోరాటయోధుడు స్వాతంత్ర్య సమరాంగణంలో అతడొక సోషలిస్టు భావధార చారిత్రక తెలంగాణ సాయుధ పోరాటానికి నేతృత్వమిచ్చిన మహా నాయకుడు భారత కమ్యూనిస్టు ఉద్యమంలో కాలాన్ని వెంటబెట్టుకు నడిచిన వారిని, జీవితం అణచివేతకు గురవుతున్నప్పుడు హక్కులు నిరాకరించబడుతున్నప్పుడు ధిక్కారమే మార్గమని చూపినవాడు లొంగిపోతే జీవితం లేదని చాటినవాడు ఈ దేశంలో మార్పిజమనే నిజాన్ని పొత్తిళ్లకెత్తుకుని

మరోవైపు అస్థిత్వవాదాలు,మత రాజకీయాలు,మూక సంస్కృతి,మనువాద భావజాలంలో మనిషి తనను తాను కోల్పోయి మరబొమ్మగా మారుతున్నాన రాజకీయాలు కార్పొరేట్ల కట్టుబానిసలుగా దిగజారిపోయాయిన ఈ నేపథ్యంలో సుందరయ్య జీవితం మనకు కర్తవ్యాన్ని గుర్తుచేస్తుందని ఆయన ఆలోచన,ఆచరణ మనకో అద్భుతమైన ప్రత్యామ్నాయంగా నిలుస్తుందని వారి ఆశయ సాధనకై కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపై పోరాట కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరెకంటి అంజయ్య ప్రధాన కార్యదర్శి కొమర రాజు కోశాధికారి కంచుపాటి రాంబాబు ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ ఉపతల నరేష్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా దారా శ్యామ్ ఉపతల్ల రామకృష్ణ కస్తాల శాంతయ్య నందిపాటి సైదులు రామాంజనేయులు వెంకటేశ్వర్లు శ్రీను కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మురికి కాల్వల పరిశుభ్రత కై చర్యలు చేపట్టండి

### సీపీఐ ఎం ఎల్ ( మాస్ లైన్) డిమాండ్

భద్రాచలం, మే 19 (వాయిస్ టు డే ): భద్రాచలం పట్టణంలో అశోక్ నగర్ కాలనీ లో సరఫరా అవుతున్న మంచినీటిలో మురుగు వాసనతో కూడిన నీరు సరఫరా అవుతుందని సీపీఐ ఎం ఎల్ ( మాస్ లైన్) నాయకులు ఆరోపించారు. ఈ మేరకు తగు చర్యల నిమిత్తం గ్రామ పంచాయతీ కార్యదర్శి కి సోమవారం వినతి పత్రం సమర్పించారు. కాలువలు శుభ్రం గా లేక అనారోగ్యం వ్యాపించే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. కనుక సంబంధిత అధికారులు భగీరథ గ్రామపంచాయతీ వారు సమస్యను పరిశీలించి పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా పైపుల లీకేజీలు పరిష్కరించాలని సూచించారు. కాలువల్లో ఉన్న మురుగు తొలగించాలని సీపీఐ ఎం ఎల్ ( మాస్ లైన్), ప్రగతిశీల మహిళా సంఘం డిమాండ్ చేసింది. సమస్యను పరిష్కారం చేస్తానని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు హామీ ఇచినట్లు తెలిపారు. పరిష్కారం కాకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కెచ్చల కల్పన, సాయి,శివ, POW నాయకులు కుమారి,షకీరా,శారద ,ఉమాదేవి,సత్యవతి ఇతరులు పాల్గొన్నారు



## వాహనాల పన్నులు వెంటనే చెల్లించాలి

### వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే19: జిల్లాలో ఉన్న వాహనాలన్నిటికీ పన్నులు విధిగా చెల్లించాలని వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం అన్నారు. సోమవారం కొత్తగూడెం రవాణా శాఖ కార్యాలయ పరిశీలనకు విచ్చేసిన వరంగల్ డిప్యూటీ రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు నిర్ణీత సమయంలో విధిగా పన్నులు చెల్లించాలని లేనియెడల అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఆరంభం నాటికి బస్సుల ఫిట్నెస్ మరియు పన్నుల చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ వాహనాలు విధిగా రోడ్డు పన్ను చెల్లించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వాహనాలన్నింటికీ నిర్ణీత సమయంలో పన్నులు చెల్లించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, కొత్తగూడెం ఎం వి ఐ మనోహర్, ఎంవిఐ నిర్మలారెడ్డి, భద్రాచలం ఎం వి ఐ వెంకట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై రమాదేవిని సన్మానించిన ప్రముఖులు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే19: సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐఎం రమాదేవి ని సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో లైన్ కోనేరు నాగేశ్వరరావు, మొక్కల తిరుపతిరావు, శ్రీరాములు, కోనేరు రాజబాబు తదితరులు పాల్గొన్నారు 17.05.2025 నాడు జూలూరుపాడు మండలం పాపికొండలు గ్రామ కాపరస్తులు వెంకటకృష్ణారావు ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా కేసును పరిశీలించిన ఎస్సై రమాదేవి సిఐ డిఎస్పీ ని సంప్రదించి ఈ కేసు పై విచారణ చేపట్టినారు ధర్మ కాంటా ( వే బ్రిడ్జ ) ఆపరేటర్లతో కుమ్మక్కై ఎక్కువ కాటా చూపుతూ ఆటో కం పత్తి వ్యాపారం చేసి ఎక్కువ సంపాదించిన వారి ఆటోలను సీజ్ చేసినారు వారి నుండి 13 లక్షల 18 వేల రూపాయలు సొమ్ముని రికవరీ చేసినారు ఇంకా కొంత మొత్తం సొమ్ముని రికవరీ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు ఇలాంటి మోసాలు జరిగినప్పుడు పోలీసులు సరైన రీతిలో ఇలా ప్రవర్తిస్తే కేసులు పెడితే మోసగాళ్లు భయపడిపోయి తప్పులు మళ్ళీ పునరావృత్తం కాకుండా ఉంటాయని సమాజంలో అందరూ అభిప్రాయపడుతున్నారు.

## బీరప్ప స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్ మే 19 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండలం పరిధిలోని సంఘమండ గ్రామంలో సోమవారము నిర్వహించిన బీరప్ప స్వామి బండారు కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగినది ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారిని ఘనంగా శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు పెద్దలు కొత్త శ్రీనివాస్ గుప్తా పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న హనుమంతు సంగమండ గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యారెడ్డి శంకర్ రెడ్డి కురువసంఘం నాయకులు ఎల్లలింగ హనుమంతు బాలప్ప లింగప్ప ఎల్ల లింగం నర్సప్ప బీరప్ప తదితరులు పాల్గొన్నారు



వాయిస్ టుడే
హైదరాబాద్
మంగళవారం, 20 మే 2025



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారినీ దర్శించుకున్న వరంగల్ వాస్తవ్యులు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న దంపతులు ఆకుల అనీల్ కుమార్, హైమావతి దంపతులు వరంగల్ వాస్తవ్యులు ఈ రోజు శ్రీ స్వామి వారికి రూ 17. లక్షల విలువ గల హారము అమ్మవారలకు ఒక్కొక్కటి రూ.6.5 లక్షల చొప్పున రెండు బంగారు వడ్డానములు రూ 13 లక్షల గలవి మొత్తముగా సుమారు 30 లక్షల విలువ గల ఆభరణములు విరాళముగా సమర్పించియున్నారు.



## పట్టణంలో నిర్వహించే అభివృద్ధి పనులను వేగంగా చేయించండీ

### జిల్లా కలెక్టర్ ను కోరిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో పట్టణంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అట్టి పనులను పూర్తి చేయడంలో సంబంధిత కాంట్రాక్టర్లు సంబంధిత అధికారులు నిర్లక్ష్య వైఖరిని వల్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి విమర్శలకు గురై ప్రజలు అవస్థలకు గురవుతున్నారని,ఇట్టి అంశంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారంరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ని కలిసి ప్రజలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా పట్టణ అభివృద్ధి పనులు వరుస గదిని చేపట్టాలని ఆయన అన్నారు. డబల్ బెడ్ రూమ్ లు ప్రభుత్వ సొమ్మంతా దుర్వినియోగంకి గురవుతున్నాయని, నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లోని అన్నిటిని ఆకతాయిలో పూర్తిగా విధ్వంసం చేస్తున్నారని, అధికారులకు పట్టి పరింపు లేకుండా ఉన్నదన్నారు.అదేవిధంగా భువనగిరి పట్టణంలో చరిత్రమైన రహదారి బంగ్లా దానికి గౌరవ తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నూతనంగా మంత్రి పదవి బాధ్యతలు చేపట్టగానే భువనగిరి రహదారి బంగ్లా మరమతుల కొరకు 10 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. దానిని అట్టి కాంట్రాక్టర్ పనులను పూర్తి చేయకుండా సగంలోని ఆపివేసి రహదారి బంగ్లాకు తాళం వేయడంతో అధికారుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనం అని అన్నారు. అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేసి రోడ్లపై చిరు వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లోకి తీసుకొని వచ్చి వాళ్లకు ఉపాధి కల్పిస్తూ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం తొలగిపోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. బొమ్మయిపల్లి శిధిల వ్యవస్థలో ఉన్న ఎస్సీ కమిటీ హాల్ భవనాన్ని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని హై టెన్షన్ వైర్లను ఇందిరానగర్ లోని ఇరుకైన గల్లీలలో సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మాణం చేసి ప్రజలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పై నమ్మకం వచ్చే విధంగా పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత కాంట్రాక్టర్లతో సంబంధిత అధికారులతో వెంటనే పూర్తి చేయించాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఈరపాక నరసింహ పిట్టల బాలరాజ్ దాసరి మధు బట్టు మహేందర్ సిరిపంగ శివలింగం ఇటుకల దేవేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# మున్నూరు కాపుల ఐక్యతే ఆయుధం

**పటేల్ గెజిట్ సాధనకు యుద్ధంలా పని చేయాలి**

**త్వరలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘ ఎన్నికలు**

**కొండ దేవయ్య, చల్లా హరిశంకర్**



కరీంనగర్ (వాయిస్ టుడే): మున్నూరు కాపుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల సాధన కోసం ఐక్యతే మౌలిక ఆయుధమని రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ పటేల్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని నక్షత్ర హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.పటేల్ గెజిట్ సాధన లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులందరూ యుద్ధంలా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో మున్నూరు కాపు సంఘం ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకే రోజు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే గ్రామ స్థాయి నుంచి మండల స్థాయిలో అధ్యక్షులు, కార్యదర్శులను ఓటర్లుగా గుర్తించామని, నామినేషన్ ప్రక్రియ త్వరలో బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఆరుగురు సభ్యులతో కూడిన ఎన్నికల కమిటీని నియమించామని పేర్కొన్నారు.రావు, రెడ్డి అనే పదాలు మున్నూరు కాపుల పేర్లకు చేరి ఉండటంవల్ల జనగణనలో సంఖ్య తక్కువగా నమోదు కావడమన్నది తీవ్రమైన అన్యాయమని, ఇది హక్కుల సాధనకు అడ్డంకిగా మారుతోందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లాంటి ప్రజాప్రతినిధులు చొరవ చూపి కేంద్రాన్ని ఒప్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

పటేల్ గెజిట్‌తో పాటు జిల్లా కేంద్రాల్లో సంఘ భవనాల కోసం రెండు ఎకరాల స్థలాలు, విద్యార్థుల కోసం వసతి గృహాల ఏర్పాటు, కార్పొరేషన్ స్థాయిలో ప్రాతినిధ్యం వంటి పలు డిమాండ్లను ప్రభుత్వం ఎదుట ఉంచినట్టు తెలిపారు. జనాభా నిష్పత్తికి అనుగుణంగా మున్నూరు కాపులకు ప్రభుత్వం అన్ని హక్కులు కల్పించాలని స్పష్టంచేశారు.మున్నూరు కాపులు ఒకే కులం, ఒకే సంఘంగా ఐక్యతతో ఉంటేనే తమ సామూహిక శక్తిని ప్రభుత్వాలు గుర్తిస్తాయని కొండ దేవయ్య అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తున్న ఎన్నికలు, రేపటి పటేల్ గెజిట్ సాధనకు బలమైన పునాది కాబోతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా మున్నూరు కాపులు వివిధ హోదాల్లో ఉన్నారని తెలిపారు. ఆగస్టులో గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో టీఎంకేజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తలక్ష్మణ్ పటేల్, రాష్ట్ర లీగల్ కన్వీనర్ ఒంటెల రత్నాకర్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్, ప్రతినిధులు మారం రత్నాకర్, ఆదిమల్లేశం పటేల్, బొల్లం లింగమూర్తి పటేల్, ముప్పిడి సునీల్ పటేల్, తోట కోటేశ్ పటేల్, ఆకుల రాజయ్య పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్, సూదుల వెంకటరమణ పటేల్, మధు పటేల్ , మందశ్రీనివాస్ పటేల్, శ్రీనివాస్ పటేల్ జక్కల సుమ పటేల్, సుగుణాకర్ పటేల్, మారుతి పటేల్, ఆవుల శ్రీనివాస్ పటేల్, ప్రశాంత్ పటేల్, గంప వెంకన్న పటేల్, మద్దపల్లి శ్రీనివాస్ పటేల్, కర్ర రాజశేఖర్ పటేల్, నుజెట్టి వాణి పటేల్, జాజుల వెంకటేష్ పటేల్, చీరాలు పటేల్, సురేందర్ పటేల్, అమర్ పటేల్, కోక్కడ అజయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.





పఠాన్ చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులకు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన సంగారెడ్డి జిల్లా డి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు పఠాన్ చెరు టౌన్ ప్రెసిడెంట్ నర్సిహ్మా రెడ్డి, మెరుగ రవీందర్ గౌడ్, మతిన్ ,సంజీవరెడ్డి, షేక్ అతిక్ తదితరులు పాల్గొన్నారు.

**- పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్)**

## లబ్ధిదారుల దరఖాస్తుల స్క్రూటినీ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాములైన రాజీవ్ యువ వికాసం ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తు స్క్రూటీని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ అనంతరం ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లపై సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుల స్క్రూటీని ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ రెండవ తేదీన రాజీవ్ యువ వికాస పథకం ఇందిరమ్మ ఇండ్లు పథకాలను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జారీ చేయవలసి ఉన్నందున స్క్రూటిని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు. బ్యాంకులలో దరఖాస్తులు పెండింగ్ లేకుండా 95% పూర్తయిందన్నారు. 4314 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నందున అందుకు కారణాలను విశ్లేషించి తగిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించని లబ్ధిదారుల దరఖాస్తులను నోటీసులు ఇచ్చి తెలపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా 160 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసు కున్న లబ్ధిదారులకు లక్ష రూపాయలు వారి ఖాతాలలో వేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ మొదలు పెట్టని లబ్ధిదారులను ఎంపీడీవోల ద్వారా గుర్తించి డి ఆర్ డి ఓ ద్వారా చేయూతని ఇప్పించాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పునాది చేపట్టి బేస్మెంట్ త్వరితగతిన పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని, వర్షాలు పడుతుండగా గోడలు నిర్మించుకోవచ్చు అని క్యూరింగ్ కు అవకాశం ఉంటుందన్నారు.

పునాదిలో ఉంటే గుంటలలో నీళ్లు నిలిచి ఇంటి నిర్మాణం చేపట్టలేని పరిస్థితిలుఉత్పన్నమవుతాయన్నారు.ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదని సత్వరమే పరిష్కరించాలని, అలాగే ప్రజా పాలనలో కూడా సుమారు 30 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులు నిలవ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లారీల కొరత సృష్టిస్తే సదరు కాంట్రాక్టర్లను బ్లాక్లిస్టులో పెడతామన్నారు. వారం రోజులపాటు అధికారులు అశ్రద్ధ చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి జెడ్పిసిఈఓ శోభారాణి డిఆర్డిఓ నాగిరెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేద షెడ్యూలు కులాలకు ప్రభుత్వం మంజూరు చేసిన భూమిని కాపాడతాం

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- నిరుపేద షెడ్యూలు కులాల కు ప్రభుత్వం మంజూరు చేసిన భూమిని ఆక్రమణకు గురి కాకుండా భద్రత కల్పిస్తూ రక్షణ ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి పలు విజ్ఞప్తులు ఫిర్యాదులపై దరఖాస్తులు స్వీకరించారు.

స్వీకరించిన దరఖాస్తులలో కొన్ని ఈ విధంగా ఉన్నాయి.1971 సంవత్సరంలో భువనగిరి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో 85 సర్వేనెంబర్ లోని నాలుగు ఎకరాల భూమిని షెడ్యూల్ కులాలకు ఇల్లు నిర్మించుకునేందుకు అందజేయడం జరిగిందని, సుమారు రెండు ఎకరాలలో 33 కుటుంబాలు ఇండ్లు నిర్మించుకోగా, రెండు ఎకరాల భూమి ఉందని, పరిసరాలలోని ఇతర కులస్తులు స్థలాన్ని ఆక్రమిస్తున్నారని, అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని, లేనిపక్షంలో కనీసం భద్రత అయినా కల్పించాలని దాసరి స్వామి, రామచంద్రయ్య, కూరం పోశాల్, దాసరి రాములు, జైపాల్, అశోక్, జంగిడి గండయ్య, రావుల అయోధ్య తదితరులు కలెక్టర్కు విజ్ఞప్తిని అందజేశారు.

అదే వార్డులోని బొమ్మాయిపల్లి కి చెందిన సర్వే నెంబర్ 118 లో వెనుకబడిన తరగతుల వారికి 68 ప్లాట్లు మంజూరు చేశారని, ప్లాట్ లకు లేఅవుట్ చేయించి, హద్దులు గుర్తించి, నెంబర్లు వేయించి ఇవ్వాలని భవాని, విజయలక్ష్మి, రేణుక, సుశీల, అనిత తదితరులు విజ్ఞప్తిని కలెక్టర్కు అందజేశారు. జిల్లాలోని చౌక ధర దుకాణాల డీలర్లు తమ విజ్ఞప్తిని అందజేస్తూ మార్చి మాసం నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందున సుమారు 350 షాపులలో ఫిబ్రవరి మాసం నుండి దొడ్డు బియ్యం పంపిణీ నిలిపి వేసినందున స్టాక్ నిల్వ ఉన్నదని, అటు స్టాక్ నిల్వ ఉండటం వర్షాకాలంలో బియ్యం తడిసే పరిస్థితి ఉన్న దని అంతేకాకుండా పురుగు పడుతున్నదని ఇదే పురుగు సన్న బియ్యం కూడా పట్టే ప్రమాదం ఉన్నందున దొడ్డు బియ్యం స్టాకును త్వరతగతిన తిరిగి తీసుకోవాలని విజ్ఞప్తిని అందజేశారు.అలాగే సన్న బియ్యం తూకం వేసి ఇవ్వాలని విజ్ఞప్తిని డీలర్ల తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఎలగల రాజయ్య తోపాటు 12 మండలాల డీలర్లు గ్రీవెన్స్ సెల్ కు విచ్చేసి అందజేశారు.బీబీనగర్ మండలం గూడూరు కు చెందిన గుమ్మడి జగదీష్ తన దరఖాస్తు అందిస్తూ తనకు 65 సంవత్సరంలు ఉన్నాయని, దివ్యాంగుడు నని, తనకు పెన్షన్ మంజూరు చేయాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి విజ్ఞప్తిని అధికారులు సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి జెడ్పిసిఈఓ శోభారాణి డిఆర్డిఓ నాగిరెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.